తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
ఆదివారం 19 జూలై 2026
పేజీలు : 8
Follow :



బస్సు వేస్తేనే సమయానికి డ్యూటీకి

## లేకుంటే అవస్థలే

**తుంగతుర్తి జులై 18 (జనంసాక్షి)** నియోజకవర్గ కేంద్రమైన తుంగతుర్తిలో ఆఫీస్ సమయానికి బస్సు ను తరచూ రద్దు చేస్తుండడంతో వివిధ కార్యాలయాలు పనిచేసే ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, బస్సు ఉంటేనే వివిధ శాఖల ఉద్యోగులు సమయానికి తుంగతుర్తి కి చేరుకుంటారు, అట్టి బస్సు లేకపోతే జనగాం బస్సు ఎక్కి అర్వపల్లి లో దిగి ఆటో ఎక్కాల్సిందే, గత కొన్ని రోజుల నుండి తరచు బస్సు ను రద్దు చేస్తుండడంతో ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు గత కొన్ని నెలలుగా సూర్యాపేట నుండి ఎలక్ట్రిక్ బస్సు 8:50 కి బయలుదేరి తుంగతుర్తికి 10 గంటలకు చేరుకుంటుంది, దీంతో వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు కార్యాలయ సమయానికి చేరుకుంటున్నారు, అయితే ఇటీవల ఆర్టీసీ అధికారులు తరచూ అట్టి బస్సును రద్దు చేయడంతో ఉద్యోగుల అవస్థలు వర్ణనాతీతంగా మారాయి, 8:50 కి సూర్యాపేట నుండి ఎలక్ట్రిక్ బస్సు బయలుదేరి తుంగతుర్తి గొట్టిపర్తి మీదుగా హైదరాబాద్ చేరుకుంటుంది, ఆర్టీసీ అధికారులు రాబడి రావటం లేదని వంకతో మళ్లీ రద్దు చేయడంతో ఉద్యోగుల అవస్థలు దయనీయంగా మారాయి, ఉద్యోగులు తుంగతుర్తి రావాలంటే జనగాం బస్సు ఎక్కి అర్వపల్లిలో దిగి అక్కడ ఆటో నిండితేనే ప్రతిఆటో తుంగతుర్తికి బయలు దేరు తుంది, దీంతో మిగతా 3లో

అశ్వారావుపేటలో రూ.3.14 కోట్ల అభివృద్ధి

## పనులకు శ్రీకారం

ఎంపీ రఘురామి రెడ్డి, ఎమ్మెల్యే ఆదినారాయణ చేతుల మీదుగా ప్రారంభోత్సవాలు - శంకుస్థాపనలు



**అశ్వారావుపేట, జూలై 18 (జనంసాక్షి):** ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు రామసహాయం రఘురామి రెడ్డి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సంయుక్తంగా దమ్మపేట, అశ్వారావుపేట మండలాల్లో విస్తృతంగా పర్యటించి రూ.3.14 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహించారు.పర్యటన సందర్భంగా ఆయా గ్రామాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని, అందుకోసమే నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజలతో మమేకమవుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా నారవారిగూడెం కాలనీ, అల్లిగూడెం, ఊట్లపల్లి, మల్లాయ గూడెం, అనంతారం, గాండ్లగూడెం, జెట్టివారి గూడెం, కొత్తూరు, మామిళ్లవారిగూడెం, పాకలగూడెం, అసుపాక గ్రామాల్లో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. గుమ్మడివల్లి గ్రామంలో మహిళా స్వయం సహాయక సంఘాల కోసం నిర్మించిన వీఓ భవనంతో పాటు సీసీ రోడ్డును ప్రారంభించారు. అసుపాక గ్రామంలో తాగునీటి అవసరాల కోసం ఏర్పాటు చేసిన బోర్‌వెల్‌ను, సీసీ రోడ్లను ప్రజలకు మిగతా 2లో

## నిద్రలోనే రక్తపాతం

- పిండిప్రోలులో వృద్ధురాలి దారుణ హత్య
- బంగారం కోసమా?.. మరేదైనా కోణమా ?
- భర్త ఎదుటే దారుణం..!
- వరుస చోరీలతో వణికిపోతున్న మండల ప్రజలు
- అన్ని కోణాల్లో పోలీసుల దర్యాప్తు





**తిరుమలాయపాలెం, (జనంసాక్షి) :** ఆ ఇల్లు ఎన్నో ఏళ్లుగా ఒక వృద్ధ దంపతుల ప్రశాంత జీవనానికి నిలయంగా ఉంది. పక్షవాతంతో మంచానికే పరిమితమైన భర్తకు తోడుగా ఉంటూ జీవనం సాగిస్తున్న సుగుణమ్మకు శుక్రవారం అర్ధరాత్రి ఊహించని విషాదం ఎదురైంది. గుర్తు తెలియని వ్యక్తి ఇంట్లోకి చొరబడి ఆమెపై అత్యంత దారుణంగా దాడి చేసి హత్య చేయడంతో ఖమ్మం జిల్లా తిరుమలాయ పాలెం మండలం పిండిప్రోలు గ్రామం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. గ్రామాన్ని భయాందోళనకు గురిచేసిన ఈ ఘటన వెనుక బంగారు ఆభరణాల కోణమా? లేక మరేదైనా కారణమా? అన్న దానిపై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

**నిస్సహాయస్థితిలో భర్త**

పిండిప్రోలు సంత సమీపంలో వరంగల్?ఖమ్మం జాతీయ రహదారి పక్కన చెన్న జనార్ధన్?సుగుణ దంపతులు నివసిస్తున్నారు. జనార్ధన్ పక్షవాతంతో కదలలేని స్థితిలో ఉన్నారు. ఇదే పరిస్థితిని ఆసరాగా చేసుకున్న దుండగుడు అర్ధరాత్రి ఇంట్లోకి ప్రవేశించి సుగుణమ్మపై పదునైన ఆయుధంతో నుదుటిపై విచక్షణారహితంగా దాడి చేసినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. పక్కనే భర్త ఉన్నప్పటికీ ఏమీ చేయలేని నిస్సహాయ పరిస్థితి కుటుంబాన్ని మరింత విషాదంలోకి నెట్టింది.

**బంగారం మాయం.. నగలు మాత్రం భద్రం**

కుటుంబ సభ్యుల సమాచారం ప్రకారం సుగుణమ్మ మెడలో ఉన్న సుమారు మిగతా 3లో

## ఉప ముఖ్యమంత్రి భట్టి తో పాటు మంత్రులు శ్రీధర్‌బాబు, సీతక్కలకు కోర్టు సమన్లు

**భద్రాచలం జూలై 18 (జనంసాక్షి)**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని సీతారామ ప్రాజెక్టు సందర్శన సందర్భంగా 2022లో కాంగ్రెస్ నాయకులపై నమోదైన కేసు విచారణ శనివారం భద్రాచలం ప్రధమశ్రేణి న్యాయస్థానంలో జరిగింది. ఈ కేసును న్యాయమూర్తి శివ నాయక్ విచారించారు. కేసులో ముద్దాయిలుగా ఉన్న 22 మంది కాంగ్రెస్ నాయకుల్లో 12 మంది మాత్రమే కోర్టుకు హాజరయ్యారు. హాజరు కాని మిగిలిన వారికి ఈ నెల 24న జరిగే తదుపరి విచారణకు తప్పనిసరిగా హాజరు కావాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు వారికి సమన్లు కూడా జారీ చేసినట్లు సమాచారం. ఈ కేసులో ముద్దాయిలుగా ఉన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, దనసరి అనసూయ (సీతక్క) తదుపరి విచారణకు హాజరవుతారా లేదా అన్న అంశం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.కాగా, 2022లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ సీఎల్పీ ఆదేశాల మేరకు సీతారామ ప్రాజెక్టును సందర్శించేందుకు కాంగ్రెస్ నాయకులు బయలుదేరగా, మణుగూరు క్రాస్‌రోడ్డు వద్ద పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా చోటుచేసుకున్న ఘర్షణ నేపథ్యంలో మొత్తం 22 మంది కాంగ్రెస్ నాయకులపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో కాంగ్రెస్ నాయకుల తరఫున భద్రాచలం సీనియర్ న్యాయవాది కోట దేవదానం, భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, సీనియర్ అడ్వకేట్ కొడాలి శ్రీనివాస్ కోర్టులో వాదనలు వినిపిస్తున్నారు.

24 గంటల్లో

## ఇద్దరి మృతి

ప్రేమ వివాదమా?

హత్యా? ఆత్మహత్యా?

దర్యాప్తులో పోలీసులు





**కట్టంగూరు,జులై 18,(జనంసాక్షి):** నల్లగొండ జిల్లా కట్టంగూరు మండలం మునుకుంట్ల గ్రామంలో 24 గంటల వ్యవధిలో యువతి, యువకుడు అను మానాస్పద పరిస్థితుల్లో మృతి చెందడం జిల్లాలో సంచలనంగా మారింది. డాక్టర్ కావాలనే లక్ష్యంతో చదువుతున్న యువతి జీవితం అర్థాంతరంగా ముగియగా, మరుసటి రోజే యువకుడు మిగతా 3లో

# అశ్వారావుపేటలో రూ.3.14 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం



అందుబాటులోకి తీసుకొచ్చారు. అశ్వారావుపేటలో నిర్మాణంలో ఉన్న కొమరం భీమ్ ఎకోపార్క్ పనులను పరిశీలించి, నాణ్యతతో పాటు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అలాగే రమణక్కపేట గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి, తోగ్గూడెం గ్రామంలో బోర్‌వెల్ నిర్మాణానికి శంకు స్థాపనలు నిర్వహించారు.ప్రజల నుంచి వచ్చిన సమస్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. స్థానిక సమస్యలను ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చి వేగంగా పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వ అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా అశ్వారావుపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలపడం తమ లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిన్నశెట్టి సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు తుమ్మా రాంబాబు, కోల లక్ష్మీనారాయణ, ఆకుల శ్రీను, పద్దం ప్రసాద్, బండి చెన్నారెడ్డి, మిండా హరిబాబు, శ్రీహరి, దేరంగుల ప్రసాద్, కొట్టా అనిల్, నాగసునీత, ఎంపీడీవో రామకోటిరెడ్డి, పంచాయతీరాజ్ డీఈ శ్రీధర్, ఎమ్మార్వో, జల్లిపల్లి దేవరాజు, పలువురు సర్పంచులు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మండల కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై దృష్టి

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసం శ్రీకాంత్

**ఆళ్లపల్లి జూలై 18( జనంసాక్షి)**
మండలం పరిధిలోని.బోడైకుంఠ గ్రామం మండల నాయకులు ఏడుల్లా అగ్ని మాట్లాడుతూ నూతనంగా నియమించిన ఆళ్లపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వాసం శ్రీకాంత్ కి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించడం జరిగింది తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు వాసం శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకుల సలహాలు సూచనలు పాటిస్తూకాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బోడైకుంఠ గ్రామ అధ్యక్షులు ఏడుల్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆరుతడి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి

**కల్లూరు జూలై 18(జనం సాక్షి)**
ఎల్‌నినో ప్రభావం కారణంగా ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు అధిక నీటి అవసరం ఉన్న వరి సాగును తగ్గించి, ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని సత్తుపల్లి వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , కల్లూరు మండల వ్యవసాయ అధికారి మాదాబత్తుల రూప రైతులకు సూచించారు . శనివారం కల్లూరు మండలంలోని రావికంపాడు గ్రామంలో మండల అగ్రికల్చరల్ ఆఫీసర్ మాదాబత్తుల రూప అధ్యక్షతన రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వ్యవసాయ శాఖ సత్తుపల్లి ఏ డి ఏ వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి రైతులకు ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, పంటల వైవిధ్యీకరణ, నీటి యాజమాన్యం, ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించారు. అనంతరం అగ్రికల్చరల్అధికారులు మాట్లాడుతూ, దీర్ఘకాలిక వరి రకాల స్థానంలో మధ్యకాలిక వరి రకాలను సాగు చేయాలని, సాధ్యమైన చోట డైరెక్ట్ సీడ్ ప్యాడీవిధానాన్ని అనుసరించాలని వెల్లడించారు. డైరెక్ట్ సీడ్ ప్యాడి విధానం వల్ల నీటి వినియోగం 20?30 శాతం వరకు తగ్గడంతో పాటు కూలీల కొరత, సాగు ఖర్చు కూడా తగ్గుతుందని తెలిపారు.అలాగే రైతులు పెసర, మినుము, కంది, నువ్వులు, మొక్కజొన్న, జొన్న, సజ్జలు పత్తి వంటి ఆరుతడి పంటలను సాగు చేయడం ద్వారా వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొని మెరుగైన ఆదాయం పొందవచ్చని వివరించారు.ప్రతి రైతు తమ పొలంలో ఫామ్ పాండ్ ఏర్పాటు చేసి వర్షపు నీటిని నిల్వ చేసుకోవాలని, అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించాలని సూచించారు. వాతావరణ సూచనలను పరిశీలించి మాత్రమే నారుమడులు వేయాలని, నీటి లభ్యతకు అనుగుణంగా వరి సాగు విస్తీర్ణాన్ని నిర్ణయించాలని కోరారు. రైతులు వ్యవసాయ శాఖ సూచనలు పాటించి శాస్త్రీయ సాగు విధానాలు, పంటల వైవిధ్యీకరణ, నీటి సంరక్షణ చర్యలు చేపడితే ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొని పంట నష్టాలను తగ్గించుకోవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో గ్రామ రైతులు, ప్రజాప్రతినిధులు, ఏ.ఈ.ఓ. చిన్నకోరుకొండి వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలి కే కే కమిటీకి వినతిపత్రం

**బూర్గంపహాడ్ జూలై 18 (జనంసాక్షి)**



తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం న్యాయం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి పొడియం నరేందర్ కుమార్ డిమాండ్ చేశారు.హైదరాబాద్‌లో జరిగిన కే కే కమిటీ సమావేశంలో కమిటీ సభ్యులు ప్రొఫెసర్ కోదండరాం, రాములు నాయక్‌లకు వినతిపత్రం అందజేశారు. తెలంగాణ ఉద్యమకారులందరికీ 250 గజాల ఇంటి స్థలం, నెలకు రూ.25 వేల పెన్షన్, గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక జిల్లా అధ్యక్షుడు బట్టు రాజేందర్ నాయక్, కళాకారుల వేదిక రాష్ట్ర కార్యదర్శి నల్లమోతు సురేష్, ఉద్యమకారులు బొర్రా రాఘువులు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# రాధిక పాఠశాలలో చిన్నారులకు పోషకాహారంపై అవగాహన..

### ○తల్లి తండ్రులు పిల్లలకు ప్రతి రోజు పోషకాహారాన్ని అందించాలి..

### ○పోషకాహార లోపంతో భవిష్యత్తులో అనారోగ్య సమస్యలు..





**మణుగూరు, జూలై 18 (జనంసాక్షి):**
మనం తీసుకునే ఆహారం వల్ల భవిష్యత్తులో ఆరోగ్యంగా ఉంటామని రాధిక కాన్సెప్ట్ హై స్కూల్ వ్యవస్థాపకులు జి .మధుసూదన్ రెడ్డి అన్నారు.శనివారం చిన్నారులకు పోషకాహారంపై ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ… చదువు కంటే ముందు క్రమ శిక్షణ, ఆహారపు అలవాట్లు తెలియ చేయాలి.ఎందుకంటే చిన్న పిల్లల లంచ్ బాక్స్ లో మార్కెట్ లో దొరికే ఆహార పదార్థాలను కొంత మంది తల్లి తండ్రులు పంపిస్తున్నారు.అవి చూసిన తర్వాత బాధేసింది. పాఠశాలకు వెళ్లనని మారం చేస్తే వారికి నచ్చిన వాటిని ఇస్తున్నారు. అవి తింటే ఎంత ప్రమాదమో మనందరికీ తెలిసిందే..పిల్లలు ఏమి తినాలి ఏమి చేయాలి ఎలా ఉండాలో ఎల్ కే జీ నుంచే వారికి చెప్పాలని ఈ కార్యక్రమం నిర్వహించారు. చిన్న వయస్సు నుంచే మంచి ఆహారపు అలవాట్లను పెంపొందించుకోవాలన్నారు. జంక్ ఫుడ్‌కు దూరంగా ఉంటూ.. పండ్లు, ఆకుకూరలు, పాలు వంటి పోషకాలున్న ఆహారాన్ని ప్రతిరోజూ తీసుకోవాలని సూచించారు. బాల్యంలోనే ఆరోగ్యకరమైన ఆహార నియమాలు పాటించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. పాఠశాలలోని ఎల్‌కేజీ, ఒకటో తరగతి విద్యార్థిని విద్యార్థులకు పోషకాహారం (న్యూట్రీషియన్) పై ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో పిల్లలకు ఆటపాటల రూపంలో సరళంగా వివరించారు. .. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు సమతుల్య ఆహారం ఎంతో దోహదపడుతుందని చెప్పారు. రంగురంగుల క్యారెట్ బీట్రూట్ పండ్లు చిప్స్ ప్యాకెట్ల ను పిల్లలకు చూపించి అవగాహన కల్పించారు. చిరుతిళ్లకు (జంక్ ఫుడ్) దూరంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటారని కూరగాయలు, పండ్లు, గుడ్లు చిరు ధాన్యాల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.

**బాల్యం లోనే బాధ్యత :**
బాల్యంలోనే తల్లిదండ్రులు బాధ్యతగా పిల్లలను చూసుకోవాలి. పిల్లలు చిప్స్, చాక్లెట్లు, బిస్కెట్లను వాటి రంగులు, ప్యాకేజింగ్ వాటిలో ఉండే పంచదార,కారం, ఉప్పు రుచుల వల్ల ఎక్కువగా ఇష్టపడతారు. వాటికి అలవాటు పడిన పిల్లలను ఒక్కసారిగా దూరం చేయడం కష్టం. కానీ కొన్ని స్మార్ట్ ట్రిక్స్ , ప్రత్యామ్నాయాల ద్వారా వారిని మెల్లగా తల్లి తండ్రులు మార్చవచ్చు. మొదట ఇంట్లోకి అవి తీసుకురావడం నిలిపి వేయాలి.ఇంట్లో చిప్స్, చాక్లెట్లు నిల్వ ఉంచడం ఆపేయండి కంటికి కనిపిస్తేనే ఆశ కలుగుతోంది.. కంటికి కనిపించకపోతే పిల్లలు వాటిని అడగడం క్రమంగా తగ్గిస్తారు.అలాగే అవి దొరికే సూపర్ మార్కెట్లకు తీసుకెళ్లొద్దు ఒకవేళ తీసుకెళ్లినప్పుడు వాటిని చూసి మారాం చేస్తారు. కొన్ని రోజులు వారిని దూరంగా ఉంచండి.ఆ ప్యాకెట్ ఫుడ్స్ స్థానంలో అంతే రుచికరమైన, రంగురంగుల ఇంటి వంటలను అలవాటు చేయాలి.

చిప్స్ బదులు ఇంట్లోనే చేసిన అరటికాయ చిప్స్, బంగాళాదుంప చిప్స్, లేదా వేయించిన మఖానా (తామర గింజలు), వేరుశెనగ పల్లీలు ఇవ్వండి.చాక్లెట్ల బదులు ఎండు ద్రాక్ష, ఖర్జూరం , జీడిపప్పు, బాదం లేదా ఇంట్లో చేసిన బెల్లం లడ్డూలు ఇవ్వండి. తీపి కోరిక తీరుతుంది, బలమూ వస్తుంది.బిస్కెట్ల బదులు ఇంట్లో గోధుమపిండి లేదా రాగులతో చేసిన స్నాక్స్, మురుకులు, జంతికలు అలవాటు చేయండి. పిల్లలు రంగులను ఇష్టపడతారు. ఆపిల్, దానిమ్మ, పుచ్చకాయ వంటి పండ్లను ముక్కలుగా కోసి, ఒక మంచి కార్టూన్ ప్లేట్‌లో డిజైన్‌లా అమర్చి ఇవ్వండి.ఫ్రూట్ సలాడ్స్ లేదా ఇంట్లోనే పండ్ల రసాలతో చేసిన ఐస్ క్యాండీలు చేసి ఇవ్వండి. ఇష్టపడి తింటారు. సమయం లేదని తల్లిదండ్రులు అశ్రద్ధ చేస్తే పిల్లలు ఎదిగే సమయంలో సరైన పోషకాలు అందకపోతే భవిష్యత్తులో అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి.దీంతో మానసికంగా ఆర్థికంగా ఇబ్బంది పడాల్సివస్తోంది..మన ఆరోగ్యం మన చేతుల్లోనే అనే విషయం గుర్తించండి..చిన్న వయసులోనే ఇలాంటి విషయాలపై అవగాహన కల్పించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# నిద్రలోనే రక్తపాతం



రెండు తులాల బంగారు ఆభరణాలు కనిపించలేదు. అయితే నల్లపూసల తాడు, చెవి దుద్దులు, కాళ్ల పట్టీలు మాత్రం అలాగే ఉండటం పలు అనుమానాలకు తావిస్తోంది. దీంతో ఈ హత్య కేవలం బంగారం కోసమే జరిగిందా? లేక వేరే కారణాలున్నాయా? అన్న కోణాల్లో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

**ఆధారాల సేకరణలో క్లూస్ టీం**

ఘటన సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు రంగంలోకి దిగారు. క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్, ఫోరెన్సిక్ నిపుణులు సంఘటన స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీసు జాగిలం ఇంటి నుంచి పలు ప్రాంతాల్లో తిరిగి చివరకు ఎస్సీ కాలనీ వద్ద ఆగినట్లు సమాచారం. దీనిని కూడా దర్యాప్తులో భాగంగా పరిశీలిస్తున్నారు. చిన్న కుమారుడు చెన్న తిరుమలరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**గ్రామంలో భయం భయం**

ఈ ఘటనతో పిండిప్రోలు గ్రామంలో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. గత రెండేళ్లుగా మండలంలో వరుస చోరీలు చోటుచేసుకుంటుండగా, ఇప్పుడు వృద్ధురాలి హత్య జరగడం ప్రజలను మరింత కలవరపెడుతోంది. మూడు నెలల క్రితం ఇదే గ్రామంలోని మల్లెబోయిన యాదగిరి కిరాణా దుకాణంలో సుమారు 12 తులాల బంగారం చోరీకి గురైంది. అంతకుముందు గ్రామానికి చెందిన ఆరెంపుల వెంకమ్మపై కూడా దాడి చేసి బంగారు ఆభరణాలు అపహరించిన ఘటనను స్థానికులు గుర్తు చేస్తున్నారు. ఈ పరిణామాలతో రాత్రివేళల్లో ఒంటరిగా ఉండేందుకు ప్రజలు భయపడుతున్న పరిస్థితి నెలకొంది.

**శాంతి భద్రతలపై ఆందోళన**

మండలంలో వరుస నేరాలు జరుగుతుండటంపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొందరు యువకులు పేకాట, గంజాయి, డ్రగ్స్ వంటి వ్యసనాలకు అలవాటు పడుతున్నారని, వాటిపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అయితే ఈ అంశాలకు ప్రస్తుత హత్యకు ప్రత్యక్ష సంబంధం ఉందని పోలీసులు ఇప్పటివరకు ఎలాంటి నిర్ధారణ చేయలేదు.

**రోడ్డెక్కిన గ్రామస్తులు**

సుగుణమ్మ హత్య కేసులో నిందితులను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు వరంగల్?ఖమ్మం జాతీయ రహదారిపై ఆందోళన చేపట్టారు. మండలంలో శాంతిభద్రతలు బలోపేతం చేసి ప్రజల్లో భద్రతా భావం కల్పించాలని ప్రభుత్వాన్ని, పోలీసు శాఖను కోరారు. సుగుణమ్మ-జనార్ధన్ దంపతులకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమారుడు గతంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, ఇప్పుడు తల్లి హత్యకు గురికావడం కుటుంబాన్ని తీవ్ర విషాదంలో ముంచెత్తింది. ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, కూసుమంచి సీఐ సంజీవ్, తిరుమలాయపాలెం ఎస్ఐ జగదీష్, రూరల్ సీఐ సంతోష్ ఆధ్వర్యంలో క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్, ఫోరెన్సిక్ నిపుణులు ఆధారాలు సేకరిస్తున్నారు. నిందితులను గుర్తించేందుకు అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోంది.



# బస్సు వేస్తేనే సమయానికి డ్యూటీకి లేకుంటే అవస్థలే

సూర్యాపేట నుండి తుంగతుర్తి వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే సిబ్బంది బస్సులు లేకపోవడంతో తుంగతుర్తి లో ఉద్యోగం చేయడం అంటే ఆఫీసు సమయానికి బస్సులు ఉండవని అభిప్రాయం ఉద్యోగుల్లో నెలకొంది, జిల్లాలో కోదాడ, మిర్యాలగూడ, నల్లగొండ, హైదరాబాద్, హనుమకొండ తదితర ప్రాంతాలకు ఐదు నుండి 10 దాకా బస్సులు నడిపిస్తున్నారు, ఏమైంది ఏమోగానీ తుంగతుర్తికి మాత్రం ఉదయం 6:30 కు ఒక బస్సు 7:30 కు మరొక బస్సు లు నడిపిస్తున్నారు ఈ రెండు బస్సులు తుంగతుర్తి టు సూర్యాపేట మూడు నుండి నాలుగు ట్రిప్పులు కొడుతున్నారు, కానీ ఉదయం సూర్యాపేట నుండి 7:30 తర్వాత మళ్లీ 9:50 కి ఉన్నది, అట్టి బస్సు ఎక్కితే తుంగతుర్తి చేరుకునే వరకు 11 గంటల సమయం అవుతుంది దీంతో 10:30 లోపు చేరుకోవాల్సిన ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడి ఆటోలో ప్రయాణిస్తూ కార్యాలయానికి చేరుకుంటున్నారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి నియోజకవర్గం లో వివిధ శాఖల కార్యాలయాలు ఉండటం వల్ల ఆఫీసు సమయానికి బస్సులు నడపాలని కోరుతున్నారు

**డిపో మేనేజర్ వివరణ..**

ఈ విషయంపై డిపో మేనేజర్ సునీతను వివరణ అడగ్గా కొన్ని రూట్లలో షెడ్యూల్లో మార్పులు చేశామని అన్నారు, ఆఫీసు సమయానికి ఉద్యోగులు చేరుకునేలా 8:50 కి బస్సును ఏర్పాటు చేస్తాం అని అన్నారు

# 24 గంటల్లో ఇద్దరి మృతి

కూడా మృతిచెందడంతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన లక్ష్మీ ప్రసన్న (21), సూర్యాపేట మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ చదువుతోంది. శుక్రవారం ఆమె ఇంట్లో ఉరివేసుకుని మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు గుర్తించారు. ఈ ఘటనపై అనుమానాలు వ్యక్తమవుతుండగానే, శనివారం ఉదయం అదే గ్రామానికి చెందిన చరణ్ (23) తాటి చెట్టుకు ఉరివేసుకుని మృతిచెందిన ఘటన వెలుగులోకి వచ్చింది. లక్ష్మీ ప్రసన్నను చరణ్ ప్రేమ పేరుతో కొంతకాలంగా వేధిస్తున్నాడని, ఆ వేధింపుల కారణంగానే తమ కుమార్తె ఆత్మహత్య చేసుకుందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా, యువతి మృతి చెందిన సమయంలో చరణ్ తమ ఇంటి ఎదుటే ఉన్నాడని, ఆమె మరణంపై తమకు తీవ్ర అనుమానాలు ఉన్నాయని పేర్కొంటున్నారు. అతడే హత్య చేసి ఉరివేసి ఉండొచ్చు అనే ఆరోపణలు కూడా చేస్తున్నారు. మరోవైపు, లక్ష్మీ ప్రసన్న మృతికి తానే కారణమన్న భయంతోనే చరణ్ ఆత్మహత్య చేసుకుని ఉండొచ్చనే ప్రచారం గ్రామంలో సాగుతోంది. అయితే ఈ ప్రచారాలను పోలీసులు ఇప్పటివరకు ధృవీకరించలేదు. ఒక కుటుంబంలో డాక్టర్ కావాలనే కలలు కన్న యువతి ప్రాణాలు కోల్పోవడం, వెంటనే మరో యువకుడు మృతి చెందడం గ్రామాన్ని తీవ్రగ్భ్రాంతికి గురిచేసింది. కన్నబిడ్డను కోల్పోయిన లక్ష్మీ ప్రసన్న కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. అలాగే చరణ్ కుటుంబ సభ్యులు కూడా కన్నీరుమున్నీరు అవుతున్నారు. ఈ ఘటనలో హత్య జరిగిందా? లేక వరుస ఆత్మహత్యలా? అన్న అన్ని కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పోస్టుమార్టం నివేదికలు, ఫోరెన్సిక్ ఆధారాలు, కాల్ డేటా తదితర అంశాలను పరిశీలిస్తూ ఘటన వెనుక అసలు నిజాన్ని వెలికితీసే ప్రయత్నం చేస్తున్నారు. మొత్తానికి మునుకుంట్ల గ్రామం మొత్తము వీరి మరణ వార్త తో మాత్రం విషాద ఛాయలు అలుముకున్నాయి అలాగే పెద్ద ఎత్తున పోలీసులు కూడా అక్కడికి చేరుకున్నారు. లక్ష్మీ ప్రసన్న మృతదేహాన్ని నల్లగొండ కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం కోసం తరలించారు. చరణ్ మృత దేహాన్ని నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం కోసం తరలించారు.

## ఆళ్లపల్లి మండలంలో 108 అంబులెన్స్ సేవలను అందరూ వినియోగించుకోవాలి



**ఆళ్లపల్లి జూలై 18(జనంసాక్షి)** మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దగ్గర అందుబాటులో ఉన్న108 అంబులెన్స్ వాహన సేవలను మండల ప్రజలు అవసరమైన సమయంలో తప్పనిసరిగా వినియోగించు కోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 108 భద్రాద్రి జిల్లాకోఆర్డినేటర్ సతీష్ తెలిపారు గర్భిణీ స్త్రీలు, జ్వరం,పాము కాటు,తేలు,కాటు రోడ్డు ప్రమాదాలు, పాయిజన్ కేసులు ఇతర ప్రాణాపాయ పరిస్థితుల్లో బాధితులను వెంటనే ఆసుపత్రికి తరలించేందుకు108 అంబులెన్స్ సేవలు 24 గంటలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఈ సేవలు పూర్తిగా ఉచితమని,ఎలాంటి చెల్లింపులు అవసరం లేదని స్పష్టం చేశారు అత్యవసర సమయంలో ఆలస్యం చేయకుండా వెంటనే(108)టోల్ ఫ్రీ నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.



# నాడు కాళేశ్వరం అక్రమాలను ప్రశ్నించినందుకే కేసులు పెట్టారు

**- కాంగ్రెస్ నాయకులు**

**భద్రాచలం జూలై 18 (జనంసాక్షి)**

కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి, లోటుపాట్లను ప్రజలకు తెలియకుండా అడ్డుకునేందుకే అప్పటి బీఆర్ఎస్ (నాటి టీఆర్ఎస్) ప్రభుత్వం కాంగ్రెస్ నాయకులపై అక్రమ కేసులు బనాయించిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆరోపించారు. గతంలో నమోదైన కేసు విచారణలో భాగంగా శనివారం వారు భద్రాచలం కోర్టుకు హాజరయ్యారు.

ఈ సందర్భంగా కోర్టు ప్రాంగణంలో మీడియాతో మాట్లాడిన నాయకులు, నాటి సీఎల్పీ బృందం కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు వెళ్తుండగా మణుగూరు క్రాస్ రోడ్డు వద్ద పోలీసులను అడ్డం పెట్టుకుని అడ్డుకోవడం అప్రజాస్వామిక చర్య అని విమర్శించారు. ప్రాజెక్టులో జరిగిన అవినీతి, లోటుపాట్లు బయటపడతాయనే భయంతోనే కాంగ్రెస్ నాయకులపై అక్రమ కేసులు నమోదు చేశారని ఆరోపించారు."మా నాయకులను ఎందుకు వెళ్లనివ్వడం లేదు?" అని శాంతియుతంగా ప్రశ్నించిన కాంగ్రెస్ శ్రేణులపై తప్పుడు కేసులు నమోదు చేసి వేధింపులకు పాల్పడ్డారని పేర్కొన్నారు. అధికార బలంతో గొంతు నొక్కాలని ప్రయత్నించినా కాంగ్రెస్ వెనక్కి తగ్గలేదని, కాళేశ్వరం రీడిజైనింగ్ పేరుతో జరిగిన వేల కోట్ల రూపాయల అవినీతి నేడు ప్రపంచానికి తెలిసిందని అన్నారు. న్యాయస్థానంపై తమకు పూర్తి నమ్మకం ఉందని, నాడు ఎంత అణచివేయాలని ప్రయత్నించినా చివరకు న్యాయమే గెలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదని, న్యాయపోరాటంలో కాంగ్రెస్దే విజయం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. భద్రాచలం కోర్టుకు హాజరైన వారిలో నల్లపు దుర్గాప్రసాద్, బుడగం శ్రీనివాస్, చింతిరాల రవికుమార్, మహమ్మద్ ఖాన్, సరళ నరేష్, పూలపెల్లి సుధాకర్ రెడ్డి, బట్ట విజయగాంధీ, దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, పోతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కనితి కృష్ణ, చల్ల వెంకట నారాయణ, యల్లంకి రామకృష్ణ, యాకూబ్ పాషా తదితరులు ఉన్నారు.

## ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యుత్ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన



**భద్రాచలం జూలై 18 (జనంసాక్షి)**

యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్లో ఉద్యోగుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శని వారం భద్రాచలంలోని విద్యుత్తు శాఖ కార్యాలయంలో ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎన్పీడీసీఎల్ డీఈ, జేఏసీ జిల్లా కన్వీనరు జీవన్కుమార్ మాట్లాడుతూ విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యోగులంతా ఏకం కావలసిన సమయం ఆసన్నమైందన్నారు. కార్మికులు ఉద్యోగులు ఉద్యోగుల సంఘాలన్నీ ఏకమైనప్పుడే సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరిస్తే ఉద్యోగులు మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని, అంతా ఒక తాటి పైకి వచ్చి ఉద్యమించి న్యాయమైన హక్కులను పరిరక్షించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ నరసింహారావు, ఏఏవో లక్ష్మి, ఏఈలు రోహిణి, జ్యోతి, ఉపేందర్, వెంకటేశ్వర్లు, విద్యుత్తు శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



**తమ్మినేని మంగతాయిని పరామర్శించిన దండి రంగారావు**

**ఖమ్మం రూరల్, జూలై 18 (జనంసాక్షి):**

ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు కౌన్సిలర్, దివంగత నేత తమ్మినేని కృష్ణయ్య సతీమణి తమ్మినేని మంగతాయిని 28వ వార్డు సీపీఐ కౌన్సిలర్ దండి రంగారావు శనివారం ఆమె నివాసంలో పరామర్శించారు. గత కొంతకాలంగా స్వల్ప అనారోగ్యంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మంగతాయిని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వైద్యుల సూచనలు పాటిస్తూ త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆమె ధైర్యంగా ఉండాలని, ప్రజల ఆశీస్సులతో త్వరలోనే మళ్లీ ప్రజాసేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి



- ○విద్యార్థులకు పూర్తిస్థాయిలో అందని పాఠ్యపుస్తకాలు
- ○అసౌకర్యాల నడుమ మంచి ఉత్తీర్ణత సాధిస్తున్న చుంచుపల్లి పాఠశాల
- ○ప్రభుత్వాలు పట్టించుకుంటే పేద విద్యార్థులకు మరింత లాభం
- ○సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు
- ○సిపిఎం ఆధ్వర్యంలో చుంచుపల్లి ప్రభుత్వ పాఠశాల సమస్యల అధ్యయనం

**చుంచుపల్లి మండలం 18 జూలై జనంసాక్షి**

ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు తెలిపారు. సిపిఎం టౌన్ కమిటీ ఆధ్వర్యంలో చుంచుపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సమస్యలను అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పాఠశాలలో నాలుగు వందల మంది విద్యార్థులు ఉంటే విద్యార్థుల సంఖ్య కనుగుణంగా మూత్రశాలలు మరుగుదొడ్లు లేవని తెలిపారు. ఇంకా పూర్తిస్థాయిలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందలేదని నూతనంగా ప్రభుత్వం నోట్ పుస్తకాలు కూడా అందజేస్తామని ప్రకటించినప్పటికీ విద్యార్థులకు నోటు పుస్తకాలు అందలేదని తెలిపారు. పాఠశాలలో టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని పాఠశాలను పర్యవేక్షించే ప్రధానోపాధ్యాయులు పోస్టు ఖాళీగా ఉందని ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల జీతాలు సరిగా రావడం లేదని పాఠశాల ప్రారంభం నుంచి వంట చేసిన బిల్స్ పెండింగ్ లోనే ఉన్నాయని తెలిపారు. విద్యార్థులకు వంట సెట్టు డార్మెటరీ లేవని అసౌకర్యాల మధ్య పాఠశాల నడుస్తుందని తెలిపారు. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో పాటు పదో తరగతి పరీక్షల్లో కూడా మంచి ఫలితాలు సాధిస్తున్న ఇలాంటి ప్రభుత్వ పాఠశాలకు ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పనకు అవసరమైన నిధులు కేటాయిస్తే ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతం అవుతాయని అన్నారు. అసంపూర్తిగా నిర్మించిన మూత్రశాలలు మరుగుదొడ్లు పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని కాంట్రాక్టర్ తో మాట్లాడిన సిపిఎం బృందం ప్రభుత్వం మంజూరు చేసిన మూత్రశాలలు మరుగుదొడ్లు అసంపూర్తిగా ఉండడంతో సిపిఎం నాయకత్వం కాంట్రాక్టర్ ని పాఠశాలకు పిలిపించి మూత్రశాలలు మరుగుదొడ్లు ఎందుకు ప్రారంభించబడ్డేదు అని ప్రశ్నించింది. ఈ సందర్భంగా స్పందించిన కాంట్రాక్టర్ రెండు రోజుల్లో మూత్ర శాలలు మరుగుదొడ్లు ప్రారంభిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు రేపాకుల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు నందిపాటి రమేష్ నాయకులు నరసింహారావు సతీష్ బాలకృష్ణ రాములు రఘు, వెంకటేశ్వర్లు నసూర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## పాల్వంచలో క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ కేంద్రం

### రెడ్‌క్రాస్ ప్రతిపాదనకు అంగీకారం తెలిపిన కలెక్టర్

**భద్రాచలం జూలై 18 (జనంసాక్షి)**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో క్యాన్సర్ కేసులు ఎక్కువగా నమోదవుతున్నందున, పాల్వంచలో రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో క్యాన్సర్ నిర్ధారణ కేంద్రం ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. ఈ విషయమై శనివారం రెడ్‌క్రాస్ జిల్లా కోఆర్డినేటరు అంకిత్‌ను రెడ్‌క్రాస్ జిల్లా కోఆర్డినేటరు డాక్టర్ ఎస్ఎల్ కాంతారావు కలిసారు. పాల్వంచలో ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ భవన నిర్మాణానికి 10 సెంట్ల స్థలాన్ని కేటాయించడంతోపాటు, ఈ స్థలంలో క్యాన్సర్ నిర్ధారణ కేంద్రంతో పాటు ఉచిత డయాలసిస్ సెంటర్, బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేయాలని కోరారు. గిరిజన ప్రాంతంలో వైద్య సదుపాయాలు విస్తృత పరిచేందుకు రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా పర్యవేక్షణలో పని చేస్తున్న రెడ్‌క్రాస్ ప్రజలకు మరింతగా సేవలందించేందుకు ముందుకు వెళ్తామని డాక్టర్ ఎస్ఎల్ కాంతారావు తెలిపారు. జిల్లా కలెక్టరును కలిసిన వారిలో డాక్టర్ ఎస్.ఎల్ కాంతారావుతో పాటు వై. సూర్యనారాయణ, జి.రాజారెడ్డి, వి.కామేశ్వర రావు, చావా లక్ష్మీనారాయణ, చారుగుళ్ళ శ్రీనివాస్, డాక్టర్ భానుప్రసాద్ పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో 10 చెక్‌బౌన్స్ కేసుల పరిష్కారం

### రూ.33.69 లక్షల రికవరీ

**భద్రాచలం జూలై 18 (జనంసాక్షి)**

భద్రాచలం ప్రథమశ్రేణి న్యాయస్థానంలో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో చెక్‌బౌన్స్‌కు సంబంధించిన 10 కేసులను పరస్పర రాజీ ద్వారా పరిష్కరించారు. మొత్తం రూ.43.69 లక్షల విలువైన క్లెయిమ్‌లలో రూ.33.69 లక్షలకు సంబంధించిన వివాదాలు ఇరు పక్షాల అంగీకారంతో పరిష్కారమయ్యాయి. అదేవిధంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చర్ల శాఖకు సంబంధించిన ఐదు చెక్‌బౌన్స్ కేసుల్లో కూడా లోక్ అదాలత్ ద్వారా రాజీ కుదరగా, వాటిలో రూ.1.88 లక్షల మేర వసూళ్లు జరిగాయి.లోక్ అదాలత్‌ల ద్వారా కేసులు త్వరితగతిన, తక్కువ ఖర్చుతో పరిష్కారమవుతుండటంతో ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని న్యాయవర్గాలు సూచించాయి.



## అక్రమంగా నిర్మాణం చేసిన ర్యాంప్ లు తొలగింపు

### మున్సిపాలిటీ అభివృద్ధికి అందరూ సహకరించాలి

### కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం రూరల్, జూలై 18 (జనంసాక్షి)**

ఎదుల పురం మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రతిఒక్కరు సహకరించాలని మున్సిపాలిటీ కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నూతనంగా ఏర్పాటైన ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులకు ఆటంకంగా మారిన రోడ్ల ఆక్రమణలపై మున్సిపల్ అధికారులు కొరడా ఝుళిపించారు. సీసీ రోడ్లు, సీసీ డ్రైన్ల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్న వేళ ప్రభుత్వ రోడ్లను ఆక్రమించి నిర్మించిన అక్రమ ర్యాంపులు, ఇతర నిర్మాణాలను శనివారం జేసీబీలతో తొలగించారు.అనంతరం మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, కొందరు ఇంటి యజమానులు రోడ్లపై ఇష్టానుసారంగా ర్యాంపులు నిర్మించడం వల్ల వాహనాల రాకపోకలకు, పాదచారుల సంచారానికి తీవ్ర అంతరాయం కలుగుతోందన్నారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రోడ్ల ఆక్రమణలను తొలగిస్తున్నట్లు తెలిపారు.

ప్రభుత్వ రోడ్లు, డ్రైన్లు, ప్రజా స్థలాలపై ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్టవద్దని ఆయన హెచ్చరించారు. ఇప్పటికే నిర్మించిన ర్యాంపులు, ఆక్రమణలను సంబంధిత యజమానులు స్వచ్ఛందంగా తొలగించాలని, లేనిపక్షంలో మున్సిపాలిటీనే తొలగించి ఖర్చును కూడా వసూలు చేసే పరిస్థితి వస్తుందని స్పష్టం చేశారు.మున్సిపాలిటీని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాలంటే ప్రజల సహకారం ఎంతో అవసరమని, నిబంధనలు ఉల్లంఘించి ప్రభుత్వ స్థలాలను ఆక్రమించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు.



## రైతుల కోసం 'ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన'ను

# తక్షణమే అమలు చేయాలి

### - బీజేపీ, కిసాన్ మోర్చా డిమాండ్

### - బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి

**కొత్తగూడెంజనం సాక్షి 18 జూలై**

తెలంగాణ రాష్ట్రంలో ప్రకృతి వైపరీత్యాలు, అకాల వర్షాల వల్ల తీవ్రంగా నష్టపోతున్న రైతులకు ఆర్థిక రక్షణ కల్పించేందుకు 'ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన' ( పి ఎం ఎఫ్ బి వై) పథకాన్ని తక్షణమే పూర్తిస్థాయిలో అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షులు గొట్టే పుల్ల దుర్గా శ్రీనివాస్ రావు డిమాండ్ చేశారు. శనివారం ఈ మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గొట్టెపుల్ల దుర్గా శ్రీనివాసరావు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

దేశవ్యాప్తంగా 23 రాష్ట్రాల్లో విజయవంతంగా అమలవుతున్న ఈ పంటల బీమా పథకం మన తెలంగాణ రాష్ట్రంలో సరిగ్గా అందకపోవడం వల్ల రైతాంగం తీవ్ర అనిశ్చితిని ఎదుర్కొంటోందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఖరీఫ్, రబీ పంటలన్నింటినీ దీని పరిధిలోకి తెచ్చి, కౌలు రైతులకు సైతం న్యాయం జరిగేలా పారదర్శకమైన విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి మండలంలో సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ని కోరడం జరిగింది. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు..

ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్పొరేటర్ చెరుకు భాగ్యలక్ష్మి, జాటోత్ వెంకన్న, దురిశెట్టి కుమార్, మోహనకృష్ణ, సముద్రాల గాయత్రి, రాపాక రమేష్, మిట్టపల్లి శ్రీనివాస్, నాగుల్ చందు, వెంకటేష్ మరియు బిజెపి మహిళా నాయకురాళ్లు, బిజెపి కార్యకర్తలు అభిమానులు ఇతరులు పాల్గొన్నారు.

## మేళ్లచెరువు మహా సిమెంట్‌కు బ్రిటిష్ సేఫ్టీ కౌన్సిల్ 5-స్టార్ రేటింగ్ అవార్డు

### భద్రత, ఆరోగ్యం, పర్యావరణంలో మా నిబద్ధతకు నిదర్శనం' - యూనిట్ హెడ్ ఎన్. శ్రీనివాస రావు

**మేళ్లచెరువు:**

మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన మేళ్లచెరువు మహా సిమెంట్ ప్లాంట్‌కు ప్రతిష్ఠాత్మక బ్రిటిష్ సేఫ్టీ కౌన్సిల్ ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డు లభించింది.ప్లాంట్ కార్యకలాపాలలో భద్రత, ఆరోగ్యం, పర్యావరణం మరియు శ్రేయస్సు (హెచ్ఎస్ఇ) పట్ల చూపిన అసాధారణ నిబద్ధత, శ్రేష్ఠతను గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేసినట్లు సంస్థ తెలిపింది.ఈ సందర్భంగా యూనిట్ హెడ్ శ్రీ ఎన్. శ్రీనివాస రావు మాట్లాడుతూ, "ఈ గౌరవప్రదమైన గుర్తింపు మా ఉద్యోగుల, ప్లాంట్ చుట్టుపక్కల ఉన్న సంఘాల శ్రేయస్సును నిర్ధారించడంలో మేము చూపిన స్థిరమైన అంకితభావానికి నిదర్శనం. ఇది కార్యాచరణ శ్రేష్ఠత వైపు మా ప్రయాణంలో మరో ముఖ్యమైన మైలురాయి. ఇది మనందరి సమిష్టి కృషి, అవిశ్రాంత కృషి మరియు మనం కలిసి నిర్మించుకున్న బలమైన భద్రతా సంస్కృతికి ఫలితం" అని తెలిపారు.దార్శనిక నాయకత్వం, నిరంతర మార్గదర్శకత్వం అందించిన మేనేజింగ్ డైరెక్టర్, డైరెక్టర్ (టెక్నికల్), డైరెక్టర్ (ఆపరేషన్స్)లకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "ఈ గర్వకారణమైన విజయం మరింత ఎత్తులను అధిరోహించడానికి స్ఫూర్తిని ఇస్తుంది. అదే ఉత్సాహం, జట్టు స్ఫూర్తితో మరిన్ని ఘన విజయాలు సాధిస్తాం" అని ఆయన పేర్కొన్నారు.

# పెద్దవూరలో మండల స్పెషల్ ఆఫీసర్ సంపత్ కుమార్ విస్తృత తనిఖీలు

## ప్రభుత్వ ఆసుపత్రి, అంగన్‌వాడీ, కేజీబీవీ కేంద్రాల పరిశీలన; రికార్డులు, వసతులపై ఆరా

**పెద్దవూర, జూలై 18 (జనంసాక్షి)**
పెద్దవూర మండల కేంద్రాన్ని శనివారం మండల ప్రత్యేక అధికారి (మండల స్పెషల్ ఆఫీసర్) మరియు జిల్లా డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్/ఆఫీసర్ సంపత్ కుమార్ గారు విస్తృతంగా సందర్శించారు. స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్‌వాడీ కేంద్రం మరియు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) వారు అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

**వైద్య సేవలు, రికార్డుల పరిశీలన**
తొలుత ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన స్పెషల్ ఆఫీసర్, అక్కడ అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఇన్ఫెక్షన్ వార్డులతో పాటు అవుట్ పేషెంట్ (ాఖ) రికార్డులను నిశితంగా పరిశీలించారు. రోగులకు మెరుగైన సేవలు అందించాలని, మందుల కొరత లేకుండా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు.

**అంగన్‌వాడీలో పోషకాహార పంపిణీపై ఆరా**
అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి, గర్భిణులు, బాలింతలు మరియు చిన్న పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న పాలు, గుడ్లు, పోషకాహార పంపిణీ తీరును పరిశీలించారు. లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారాన్ని సకాలంలో అందించాలని స్పష్టం చేశారు. అలాగే కేంద్రానికి వస్తున్న చిన్న పిల్లల హాజరు శాతాన్ని రిజిస్టర్ల ద్వారా తనిఖీ చేశారు.



**కేజీబీవీలో వసతుల తనిఖీ**
కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన సంపత్ కుమార్ గారు, విద్యార్థినులకు అందుతున్న భోజన నాణ్యతను పరిశీలించారు. పాఠశాలలోని స్టోర్ రూమ్, క్లాస్ రూమ్‌లతో పాటు టాయిలెట్ల నిర్వహణను, పరిశుభ్రతను స్వయంగా చూశారు. విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు సక్రమంగా నిర్వహించాలని పాఠశాల ప్రత్యేక అధికారిని (ాూ) ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమాల్లో మండల అభివృద్ధి అధికారి (ఓఖఆూ) ఉమాదేవి, మండల విద్యాధికారి (ఓఇూ) రాములు, మండల పరిషత్ అధికారి (ఓఖూ) విజయ్ కుమార్, ఆసుపత్రి వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, కేజీబీవీ ఎస్ఓ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థికి తొలి పాఠశాల కుటుంబమే తొలి గురువు తల్లిదండ్రులే

**నేరేడుచర్ల జూలై 18 (జనంసాక్షి):**
పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు తల్లి దండ్రులు,ఉపాధ్యాయ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాఠశాల ఏఏపిసి చైర్మన్ ఇంజమూరి శ్రావణి మాట్లాడుతూ తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమన్వయం విద్యార్థుల హాజరు మెరుగుదల,క్రమశిక్షణ,విద్యాభివృద్ధికి దోహదపడుతుందని పాఠశాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో అధిక సంఖ్యలో విద్యార్థులను పాఠశాలలో చేర్పించారని ఇది ఎంతో హర్షించదగ్గ విషయమని, మెరుగైన నమోదు సాధిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ విద్యార్థికి కుటుంబమే మొదటి పాఠశాలని తల్లిదండ్రులే తొలి గురువులని తల్లిదండ్రుల సహకారం తోడైతే విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించే వీలుందని ఆ దిశగా తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాఠశాల సమావేశాలకు హాజరు కావాలని కోరారు. ఈ కార్య క్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, పాల్గొన్నారు.




# నెల్లికల్ లో ఉచిత చర్మవ్యాధుల వైద్య శిబిరం

## ఉస్మానియా వైద్యులచే పరీక్షలు - రోగులకు ఉచితంగా మందుల పంపిణీ

**తిరుమలగిరి (సాగర్), జూలై 18 (జనంసాక్షి):**
నాట్కో ట్రస్ట్ ఆధ్వర్యంలో నెల్లికల్ గ్రామంలో శనివారం ఉచిత చర్మవ్యాధుల వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఉస్మానియా ఆసుపత్రి వైద్యులు నెల్లికల్ గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు చర్మవ్యాధుల పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నెల్లికల్ గ్రామ సర్పంచ్ వట్టాల శ్రీనివాస్ గౌడ్, మండల విద్యాధికారి శ్రీనివాస్, ఉస్మానియా ఆసుపత్రి వైద్య బృందం, నాట్కో ట్రస్ట్ ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

# ఎల్ ని నో ప్రభావం నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటల సాగుకు రైతులు మొగ్గు చూపాలి

## మండల వ్యవసాయ అధికారి గంట హర్షిత

**తిరుమలగిరి (సాగర్), జూలై 18 (జనంసాక్షి):**



ఎల్ ని నో ప్రభావంతో భూగర్భ జలాలు తగ్గుముఖం పట్టడంతో పాటు బోర్లలో నీటి మట్టాలు పడి పోతున్నాయని, చెరువులు కూడా పూర్తిస్థాయిలో నిండే పరిస్థితి కనిపించడం లేదని , మండల వ్యవసాయ అధికారి గంట హర్షిత తెలిపారు. ఈ నేపథ్యంలో రైతులు మొత్తం విస్తీర్ణంలో వరి సాగు చేయకుండా, కొంత మేర ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసి నష్టాలను నివారించు కోవాలని సూచించారు. రాబోయే రోజుల్లో బోర్లు, చెరువుల ద్వారా నీటి లభ్యత మరింత తగ్గే అవకాశం ఉన్నందున నీటిని ఆదా చేసే పంటలను ఎంచుకోవడం అవసరమన్నారు. మరో రెండు నెలల పాటు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశమున్నందున వరి సాగు చేస్తే నీటి కొరతతో పాటు దిగుబడిపై కూడా ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని హెచ్చరించారు. కరెంట్ మోటార్ల ద్వారా సాగు చేసినా, నీటి లభ్యత తక్కువగా ఉండడం వల్ల ఆశించిన దిగుబడి వచ్చే అవకాశాలు తగ్గుతాయని పేర్కొన్నారు.వరి పంటకు బదులుగా కంది, జొన్న, సజ్జ, రాగి, కొర్ర వంటి చిరుధాన్యాలు, నువ్వులు, ఆముదం వంటి నూనె గింజల పంటలు, అలాగే కూరగాయల సాగుపై రైతులు దృష్టి సారించాలని సూచించారు. ఈ పరిస్థితిని అధిగమించేందుకు పైపాటుగా (ఫోలియర్ స్ప్రే) ఎరువులు పిచికారీ చేయాలని సూచించారు. 2 శాతం యూరియా లేదా 1 శాతం పొటాషియం నైట్రేట్ , అలాగే 19:19:19 లేదా 13:0:45 గ్రేడ్ నీటిలో కరిగే ఎరువులను సూచించిన మోతాదులో నీటిలో కలిపి ఆకులపై సమానంగా పిచికారీ చేయాలని తెలిపారు.దీని వల్ల ఆకుల ద్వారా పోషకాలు త్వరగా గ్రహించ బడటంతో పాటు మొక్కలు తేమ ఒత్తిడిని కొంతవరకు తట్టుకుని, వర్షాభావం వల్ల కలిగే దిగుబడి నష్టాన్ని తగ్గించు కోవచ్చని పేర్కొన్నారు. రైతులు వ్యవసాయ శాఖ సూచనలను పాటించి పంటలను సంరక్షించు కోవాలని మండల వ్యవసాయ అధికారి గంట హర్షిత విజ్ఞప్తి చేశారు.



# జడ్పీహెచ్ఎస్ మేళ్లచెరువులో తొలి పేరెంట్-టీచర్ మీటింగ్

**మేళ్లచెరువు జనం సాక్షి**
మేళ్లచెరువులో ప్రధానోపాధ్యాయులు ఖ నారపరెడ్డి అధ్యక్షతన ఈ విద్యా సంవత్సరంలో తొలి పేరెంట్-టీచర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో 30 మందికి పైగా విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని అభిప్రాయాలు వ్యక్తం చేశారు. పాఠశాల పనితీరు పట్ల తల్లిదండ్రులు సానుకూలంగా స్పందించారు.
మేళ్లచెరువు గ్రామ సర్పంచ్ బచ్చు పద్మావతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రెండవ వార్డ్ మెంబర్ సైదిరెడ్డి తన కుమారుడితో పాటు మిగిలిన విద్యార్థుల అందరిపై దృష్టి సారించాలని కోరారు. పదవ తరగతి విద్యార్థిని తండ్రి మాట్లాడుతూ పదవ తరగతిలో మంచి మార్కులు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. మరొక పేరెంట్ మాట్లాడుతూ మా బాబు ఇంటికి రాగానే హోంవర్క్ చేస్తున్నాడని సంతోషం వ్యక్తం చేశారు.ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పిల్లల విద్యా ప్రమాణాలు పెంచుటకు తల్లిదండ్రుల మద్దతు చాలా ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాజ్య నాయక్ తండలో ఘనంగా వనమహోత్సవం

**నాంపల్లి,జూలై 18 (జనంసాక్షి)**
మండల పరిధిలో గల రాజ్య నాయక్ తండ గ్రామ పంచాయతీ లో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కల పంపిణీ కార్య క్రమం సర్పంచ్ రమావత్ బుజ్జి చందులాల్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు అంత మొక్కలను ఎక్కువ మొత్తంలో నాటి ,పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలి అని,మొక్కల నగరం వలన వేచి లాభాలను ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్, పంచా యతీ కార్యదర్శి బుర్రి శ్రీనివాస్, వార్డ్ మెంబర్ రమావత్ హాన్మి సాలి శిరీష కుమార్ , గ్రామ పెద్దలు ధర్మ పులియా, లక్ష్మణ్ ,రాములు ఏఈఓ రాధిక , ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# మదార్ గూడెం గ్రామంలో గ్రామకంఠం భూమి కబ్జా

## - కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ కు వినతిపత్రం

**పి.ఏ.పల్లి,జూలై 18(జనంసాక్షి )**
పి.ఏ.పల్లి మండలం మాదార్ గూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల ప్రాథమిక పాఠశాల దారి మరియు రామాలయం భూమిని కబ్జా చేసినటువంటి ఎనిమిదోవ వార్డు సభ్యుడు రాయనబోయిన లింగయ్య మరియు జానపాటి మల్లయ్య లపైన



గ్రామస్తులు ఫిర్యాదు చేస్తూ,కబ్జా చేసిన వారిపైన తగు చర్యలు తీసుకోవాలని పి.ఏ. పల్లి మండల ఎంపిడిఓ కు వినతి పత్రం అందజేశారు.పిర్యాదు చేసిన వారిలో మాజీ వార్డు సభ్యుడు గుడిగుంట్ల శీను,గోనె విటల్ రావు,మెండే ఎల్లయ్య,జానపాటి లింగయ్య, రాయనబోయిన రవి,బుడిగపాక వెంకన్న,రాగం సైదయ్య మరియు తదితరులు పాల్గొని గ్రామకంఠానికి సంబంధించిన భూమిని కబ్జా చేసిన వారిపైన తగు చర్యలు తీసుకొని భూమిని కబ్జా నుండి విడిపించాలని వినతిపత్రం అందజేశారు.

# నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా..

కనగల్లు, జూలై 18 (జనం సాక్షి) నిరుపేద కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద అందజేసే ఆర్థిక సహాయం వారి కుటుంబానికి భరోసనిస్తుందని రామచంద్రపురం గ్రామ సర్పంచ్ అందుగుల సువర్ణ వెంకటేశంఅన్నారు. రామచంద్రపురం గ్రామానికి చెందిన బల్గూరి అనూష, ,బల్గూరి సుగుణయ్య లు వైద్యం చేయించుకోవడానికి ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందారు. ఆసుపత్రిలో వైద్య ఖర్చులు చెల్లించడంలో ఇబ్బంది పడుతున్న తరుణంలో సిఎంఆర్ ఎఫ్ సహాయం కోసం గ్రామ సర్పంచ్ సువర్ణ వెంకటేశం ద్వారా అభ్యర్థన చేయగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి అనుషకు 48500, సుగుణయ్యకు 48000 రూపాయల సహాయ నిధి చెక్కులను ఇప్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బల్గోరి శేఖర్, అందుగుల శంకర్, పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో చదివితే విజయం సాధించవచ్చు



**కోదాడ( జనంసాక్షి):** కోదాడ కె.ఆర్. ఆర్. ప్రభుత్వ జూనియర్‌కళాశాలను సూర్యాపేట జిల్లా ఇంటర్ విద్యాధికారి బి.సులోచనా రాణి ఆకస్మికంగా సందర్శించారు. కళాశాల లోని రికార్డ్స్ పరిశీలించిన అనంతరం అధ్యాపకుల బోధనాశైలిని, విద్యార్థుల క్రమశిక్షణ పట్ల, సమయపాలన పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులతో ఏర్పాటుచేసిన సమావేశంలో డి.ఐ.ఈ.ఓ మాట్లాడుతూ క్రమశిక్షణతో తరగతి గదిలో పాఠాలను శ్రద్ధగా విన్నట్లయితే విజయం మీ దరి చేరుతుందని అన్నారు. కళాశాలలోని అన్ని వసతులను విద్యార్థులు ఉపయోగించుకొని మెరుగైన ఫలితాలు సాధించాలని, మంచి మార్కులతో పై తరగతులు చదివి, జీవితంలో స్థిరపడి, సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆమె అన్నారు. ప్రభుత్వ కళాశాలలో చేరిన ప్రతి విద్యార్థికి హాస్టల్లో ఉచిత వసతి ఉన్నదని, గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం త్వరలో ప్రారంభం కానున్నదని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ నారు రమణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్యలు లేని విలీనం..

### ఉద్యోగ భద్రతకు ఎస్‌డబ్ల్యూఎఫ్‌ను బలపరచాలి



**భద్రాచలం జూలై 18 (జనంసాక్షి)**

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియ ఎలాంటి సమస్యలు లేకుండా పూర్తి చేసి, ఉద్యోగులకు సంపూర్ణ ఉద్యోగ భద్రత కల్పించాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్–సీఐటీయూ) రాష్ట్ర ప్రచార కార్యదర్శి పోరెడ్డి రవీందర్ రెడ్డి, ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి అన్నారు. శనివారం భద్రాచలంలోని ఛాంబర్ ఆఫ్ కామర్స్ సమావేశ మందిరంలో డిపో కమిటీ అధ్యక్షుడు యాకయ్య అధ్యక్షతన జరిగిన ఎస్‌డబ్ల్యూఎఫ్ భద్రాచలం డిపో జనరల్ బాడీ సమావేశంలో వారు మాట్లాడారు. ఆర్టీసీ విలీనానికి ముందు ఉద్యోగుల సమస్యలపై అధ్యయనం చేసి ప్రభుత్వానికి సూచనలు చేసిన సంఘం ఎస్‌డబ్ల్యూఎఫ్ మాత్రమేనని పేర్కొన్నారు. విలీన ప్రక్రియలో ఉద్యోగుల ప్రయోజనాలు, పూర్తి ఉద్యోగ భద్రత, పనిభారం తగ్గింపు, వేధింపుల రహిత వాతావరణం కల్పించేందుకు రానున్న గుర్తింపు ఎన్నికల్లో ఎస్‌డబ్ల్యూఎఫ్‌ను బలపరచాలని కార్మికులకు పిలుపునిచ్చారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ మాట్లాడుతూ ఖమ్మం రీజియన్‌లో ఎస్‌డబ్ల్యూఎఫ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. మహిళా ఉద్యోగులకు ప్రత్యేక సౌకర్యాల కల్పనతో పాటు అక్రమ చర్యలకు వ్యతిరేకంగా పోరాడిందని తెలిపారు. ఈ సమావేశంలో రీజియన్ అధ్యక్షుడు గుండు మాధవరావు, కేసా కిరణ్ ప్రసాద్, తోకల బాబు, కురువటి ప్రతాప్, వి. రమేష్, ఎంవీఎస్ఎస్ నారాయణ, విజయలక్ష్మి, డీఎన్ రావు, పీఎస్ నారాయణ (సత్తిపండు), ఎంబీ నర్సారెడ్డి, ఎర్రా స్వామి తదితరులు పాల్గొన్నారు.



## అదృశ్యమైన వ్యక్తిని గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగించిన మర్రిగూడ పోలీసులు

**మర్రిగూడ, జూలై 18 (జనం సాక్షి):**

మండలంలోని వట్టిపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి అదృశ్యమైన కేసును మర్రిగూడ పోలీసులు విజయవంతంగా చేధించారు. కుటుంబ ఆర్థిక సమస్యల కారణంగా ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయిన పడకంటి మహేష్ (38)ను గుర్తించి, కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం క్షేమంగా కుటుంబ సభ్యులకు అప్పగించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పడకంటి మహేష్ తన భార్య శివలీలతో కలిసి ఆమె స్వగ్రామమైన వట్టిపల్లికి వచ్చాడు. ఈ ఏడాది మే 12 ఉదయం సుమారు 10:30 గంటలకు ఇంటి నుంచి బయటకు వెళ్లిన మహేష్ తిరిగి ఇంటికి రాకపోవడంతో, ఆయన భార్య శివలీల మర్రిగూడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఎస్ఐ రాంబాబు మాట్లాడుతూ, కుటుంబ సమస్యలు ఎదురైనప్పుడు ఆవేశపూరిత నిర్ణయాలు తీసుకోకుండా కుటుం బ సభ్యులు, బంధువులు లేదా పోలీసులను సంప్రదించాలని సూచించారు. అలాగే ఎవరైనా కనిపించకుండా పోయినట్లు గమనించినా లేదా అనుమానాస్పద పరిస్థితులు కనిపించినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారం పోలీసుల అన్వేషణలో ఎంతో కీలకమని పేర్కొన్నారు.



## బాలికల జూనియర్ కళాశాలలో పోలీస్ అక్క అవగాహన కార్యక్రమం

**నల్గొండ, జూలై 18,(జనంసాక్షి):**

మహిళల భద్రత, రక్షణ లక్ష్యంగా నల్గొండ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శనివారం వన్ టౌన్ మహిళా పోలీసుల ఆధ్వర్యంలో పోలీస్ అక్క అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా పోలీసు సిబ్బంది విద్యార్థినులతో మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం ప్రభుత్వం, పోలీసు శాఖ అమలు చేస్తున్న చట్టాలు, భద్రతా చర్యలను వివరించారు. ఎలాంటి వేధింపులు ఎదురైనా భయపడకుండా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. కార్యక్రమంలో షీ టీమ్స్, డయల్ 100 సేవల వినియోగం, మహిళల కోసం అందుబాటులో ఉన్న సహాయ వ్యవస్థలపై అవగాహన కల్పించారు. అలాగే సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సైబర్ నేరాల నుంచి రక్షణ పొందే మార్గాలను వివరించారు. పోలీస్ అక్క కార్యక్రమం ద్వారా కాలేజీ విద్యార్థినులకు పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని, తమ సమస్యలను నిర్భయంగా మహిళా పోలీసులకు తెలియజేయవచ్చని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ మహిళా పోలీస్ సిబ్బంది హుస్సేనా బేగం, అంజమ్మ, రమాదేవి, మహేశ్వరి, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.





నాలుగు దశాబ్దాలుగా ప్రజాక్షేత్రంలో ప్రజల కొరకు ఎన్నో సంక్షేమ పథకాలు, తమ వ్యక్తిగత ఆర్థిక సహాయ సహకారాలు ఎంతోమంది యువకులకు ఉద్యోగ అవకాశాలు, పాఠశాలలు కళాశాలలకు తమ వ్యక్తిగత నిధులతో తరగతి గదులు ల్యాబ్స్ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించి పాఠశాలల ప్రహరీ గోడలు గ్రామీణ ప్రాంతాలలో దేవాలయాలకు నిధులు నిరుపేద మధ్యతరగతి కుటుంబాల వివాహ కార్యక్రమాలకు ఆర్థిక సహాయ సహకారాలు అందించి ప్రజలందరి దీవెనలు పొందిన ప్రజా హృదయనేత ప్రజలందరూ అమితంగా ఆరాధించే ప్రజానేత సౌమ్యుడు రాజకీయ దురంధరుడు గొప్ప మానవతావాది కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుమ్మడవల్లి గ్రామ ముద్దుబిడ్డ దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నరసింహ నల్గొండ జిల్లా డిసిసి ఉపాధ్యక్షులుగా ఎన్నికైన శుభసందర్భంగా, డిసిసి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన కొండమల్లేపల్లి మండల మాజీ మండల పార్టీ అధ్యక్షులు సీనియర్ నేత ఉట్కూరి వేమన్ రెడ్డిలను సంయుక్తంగా ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన గుమ్మడవల్లి గ్రామ యువ నాయకులు. ఈ కార్యక్రమంలో కొల్ ముంతల పహాడ్ సర్పంచ్ రవి నాయక్, గుమ్మడవల్లి మాజీ సర్పంచ్ ఆదిరాల రాము, ఉపసర్పంచ్ బచ్చనబోయిన శ్రీనివాస్ యాదవ్, యువజన నాయకులు షేక్. ఫయాజ్, శంకర్, మహేష్, నరసింహ, శ్రీశైలం, నాగరాజు, శంకర్, యేకుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**జనంసాక్షి, కొండమల్లేపల్లి**

## మర్రిగూడ జడ్‌పీహెచ్‌ఎస్‌లో 'పోలీస్ అక్క' అవగాహన కార్యక్రమం



**మర్రిగూడ, జూలై 18( జనంసాక్షి )**

నల్లగొండ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ (ఎస్పీ) ఆదేశాల మేరకు మర్రిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని మర్రిగూడ జడ్‌పీహెచ్‌ఎస్ పాఠశాలలో శుక్రవారం "పోలీస్ అక్క" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు గుడ్ టచ్ ? బ్యాడ్ టచ్, సోషల్ మీడియాను పరిమితికి మించి వినియోగించడం వల్ల కలిగే దుష్పరిణామాలు, చిన్న వయసులో ఆకర్షణలకు లోనుకాకుండా చదువుపై పూర్తి దృష్టి సారించాల్సిన అవసరం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులను నిర్భయంగా సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ పోలీస్ స్టేషన్ మహిళా కానిస్టేబుల్ శిరీషను "పోలీస్ అక్క"గా నియమించారు. ఇకపై మండలంలోని ప్రతి పాఠశాలలో ఇదే తరహా అవగాహన కార్యక్రమాలను నిర్వహించి విద్యార్థినుల్లో భద్రతపై చైతన్యం కల్పించనున్నట్లు పోలీసులు తెలిపారు.

# దామెర భీమనపల్లికి బస్సు సౌకర్యం కల్పించాలి

- విద్యార్థుల ఇబ్బందులు తొలగించాలని ఆర్టీసీ అధికారులకు వినతి
- 10 రోజుల్లో పరిష్కారానికి కృషి చేస్తామని డిపో మేనేజర్ హామీ



**మర్రిగూడ, జూలై 18 (జనంసాక్షి)**

మర్రిగూడ మండలంలోని దామెర భీమనపల్లి గ్రామానికి పాఠశాలలు, కళాశాలల సమయానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని విద్యార్థి నాయకుడు, మాజీ ఎంపీటీసీ సిలివేరు విష్ణు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం నల్లగొండ జిల్లా కేంద్రంలో ఆర్టీసీ రీజినల్ మేనేజర్, డిపో మేనేజర్‌లను కలిసి గ్రామ ప్రజలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిలివేరు విష్ణు మాట్లాడుతూ నల్లగొండ నుంచి లెంకలపల్లి, కమ్మగూడ, దామెర భీమనపల్లి, వట్టిపల్లి గ్రామాల మీదుగా వందలాది మంది విద్యార్థులు మర్రిగూడ మండల కేంద్రం, మాల్ పట్టణానికి విద్యాభ్యాసం కోసం ప్రతిరోజూ ప్రయాణిస్తున్నారని తెలిపారు. అయితే ఈ గ్రామాలకు సరైన బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోందని, దీంతో ప్రమాదాలకు గురైన సంఘటనలు కూడా చోటుచేసుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తు, ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నల్లగొండ నుంచి ఉదయం 8:30 గంటలకు దామెర భీమనపల్లి చేరుకునేలా, అలాగే సాయంత్రం 4:30 గంటలకు మర్రిగూడ మండల కేంద్రం నుంచి తిరిగి బస్సు నడిపేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. వినతిపై స్పందించిన డిపో మేనేజర్, సమస్యను పరిశీలించి 10 రోజుల్లో పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు సిలివేరు విష్ణు తెలిపారు. దీంతో గ్రామ ప్రజలు, విద్యార్థులు త్వరలో బస్సు సౌకర్యం అందుబాటులోకి వస్తుందనే ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రభుత్వ ఉద్యోగాలు అన్నింటిని తక్షణమే భర్తీ చేయాలి - సిపిఐ




**హుజూర్ నగర్, (జనంసాక్షి):** రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేయాలని, నోటిఫికేషన్ జారీ చేయాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎల్లావుల రాములు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంబాల శ్రీనివాస్ సంయుక్తంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం హుజూర్ నగర్ లోని స్థానిక హనుమాన్ లింగయ్య భవన్లో అఖిల భారత యువజన సమాఖ్య పట్టణ మూడో మహాసభ మాజీ ఏఐవైఎఫ్ నాయకులు ఎల్లావుల రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎల్లావుల రాములు, కంబాల శ్రీనివాస్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేయాలని నోటిఫికేషన్ జారీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోలీస్ శాఖలో ఎక్కువ ఖాళీలు ఉన్నప్పటికీ తక్కువ నోటిఫికేషన్ వేయటం సరైనది కాదని పూర్తిస్థాయిలో పోలీసు ఉద్యోగాలు భర్తీ చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో నూతనంగా ప్రభుత్వం ఏర్పడేటప్పుడు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని హామీ ఇచ్చారు. నేటికీ అమలు చేయడం లేదని వారు విమర్శించారు తక్షణమే నిరుద్యోగ భృతిని ఇవ్వాలని వారన్నారు. సరియైన ఉద్యోగ భద్రత, ఉపాధి కల్పన రాష్ట్ర ప్రభుత్వం అందించకపోవడం వలన యువకులు ఇతర వ్యసనాలకు అలవాటు పడుతున్నారని వారన్నారు. భవిష్యత్ తరాలకు యువత ఎంతో ఉపయోగపడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు చేసి, వారి శక్తిని రాష్ట్ర ప్రభుత్వం ఉపయోగించుకోవాలని వారు సూచించారు. ఈ సందర్భంగా యువత భవిష్యత్తు కార్యక్రమం పై పలు తీర్మానాలను చేయటం జరిగింది. నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, పట్టణ కార్యవర్గ సభ్యులు జక్కుల రమేష్, చక్రాల స్టాలిన్, తెల్లబోయిన వీరయ్య, కంబాల రాం గోపి తదితరులు పాల్గొన్నారు.



# ఫార్మ్ టు ఫీస్ట్ గ్లోబల్ ఫుడ్ ఫెస్ట్‌తో ఆకట్టుకున్న రాక్‌వుడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్

**బీబీనగర్ (జనంసాక్షి):** మండలంలోని లక్ష్మీదేవి గూడెం గ్రామ పరిధిలో గల రాక్‌వుడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ లో ఫార్మ్ టు ఫీస్ట్ గ్లోబల్ ఫుడ్ ఫెస్ట్ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ రామనాయుడు, సీఈఓ సుబ్రహ్మణ్యం, ప్రిన్సిపల్ శ్రీరంజని ఫుడ్ ఫెస్ట్ కార్యక్రమాన్ని ప్రారంభించగావిద్యార్థులు వివిధ దేశాల సంప్రదాయ ఆహార పదార్థాలను తయారు చేసి ప్రదర్శించగా, 9, 10, 11వ తరగతి విద్యార్థులు ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేసి ఆహార పదార్థాలను విక్రయించారు. ఫుడ్ ఫెస్ట్ ద్వారా విద్యార్థుల్లో వ్యాపార నిర్వహణ, మార్కెటింగ్, నాయకత్వం, జట్టుగా పనిచేసే నైపుణ్యాలు పెంపొందేలా అవగాహన కల్పించారు. ఫుడ్ ఫెస్ట్‌లో ఆకలి నిర్మూలన, మంచి ఆరోగ్యం,, నాణ్యమైన విద్య, బాధ్యతాయుత వినియోగం, భాగస్వామ్యాలు, లక్ష్యాలను సమన్వయం చేస్తూ, విద్యార్థుల్లో అంతర్జాతీయ దృక్పథాన్ని పెంపొందించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి స్కూల్ చైర్మన్ రామనాయుడు మాట్లాడుతూ విద్యార్థులు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను ఆచరించాలని అన్నారు. సీఈఓ సుబ్రహ్మణ్యం విద్యార్థుల ప్రదర్శనలు, చురుకైన భాగస్వామ్యాన్ని అభినందించారు. ప్రిన్సిపల్ శ్రీరంజని ఆధ్వర్యంలో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని వారిని ప్రోత్సహించారు.

### రాష్ట్ర నేతలు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం హాజరుకానున్న ఏఐటీయూసీ మహాసభ

**గుర్రంపోడు, జూలై 18, (జనంసాక్షి)** గుర్రంపోడు మండల కేంద్రంలో ఆదివారం జరగనున్న ఏఐటీయూసీ నల్లగొండ జిల్లా 11వ మహాసభలకు సర్వం సిద్ధమైంది. ఈ మహాసభల ఏర్పాట్లను ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి శనివారం స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మండల కేంద్రమంతటా ఎర్రజెండాలు, తోరణాలు, భారీ బ్యానర్లతో అలంకరించడంతో గుర్రంపోడు పురవీధులన్నీ ఎరుపురంగుతో ముస్తాబయ్యాయి. ఈ మహాసభకు జిల్లా నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో కార్మిక ప్రతినిధులు తరలిరానున్నారు. ఈ సందర్భంగా పల్లా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలోని కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్య లపై ఈ మహాసభల్లో సుదీర్ఘంగా చర్చించి, భవిష్యత్ పోరాట కార్యాచరణను రూపొందించనున్నట్లు వెల్లడించారు. ఈ ఏర్పాట్ల కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎన్. రామస్వామి, మండల గౌరవ అధ్యక్షులు రేపాక లక్ష్మీపతి, మండల అధ్యక్షులు ఎస్కే అమీర్, కార్యదర్శి జాల పెద నరసింహ, ఉపాధ్యక్షులు చిన నరసింహ, పి. లింగయ్య, ఏ. మల్లయ్య, ఖలీల్, శ్రీను, జానీ, ఈదయ్య, షఫీ, లక్ష్మయ్య, మహమ్మద్, ఎస్కే ఖాసీం, లాలయ్య తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆపదలో అండగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

### అనారోగ్యంతో బాధపడుతున్న నాయకులను పరామర్శించి ఆర్థిక సాయం

### మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి

**భువనగిరి, జూలై 18 (జనం సాక్షి)** ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ మానవత్వాన్ని చాటుతున్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పలువురు ఆత్మీయ కుటుంబాలను శనివారం పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా భువనగిరి పట్టణం 22వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బట్టు మహేందర్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్థిక సాయం అందజేసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. తదుపరి 2వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకుడు తొర్రి సురేష్‌ను ఆయన నివాసంలో పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.



కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడంతో పాటు ఆర్థిక సహాయం అందించి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అనంతరం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన 27వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకుడు అతీక్ అహ్మద్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి ప్రగాఢ దుఃఖంలో భాగస్వాములై సానుభూతి తెలిపారు. కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి, భవిష్యత్తులో కూడా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పట్టణ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి

వలిగొండ, జూలై 18( జనం సాక్షి ) తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 740 ప్రధానోపాధ్యాయుల పోస్టులు, 2010 స్కూల్ అసిస్టెంట్ పోస్టులను ప్రమోషన్ల ద్వారా, 4000 వేల ఎస్జీటీ పోస్టులను డిఎస్సీ ద్వారా భర్తీ చేయాలని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తొంట సత్యనారాయణ అన్నారు. శనివారం మండలకేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో ఉపాధ్యాయులకు యూనియన్ సభ్యత్వాలు అందజేసిన వారు మాట్లాడుతూ పాఠశాలలో అన్ని మౌలిక వసతులతో పాటు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి విద్యావ్యవస్థను కాపాడాలని, పిఆర్సి ని అమలు చేయాలని, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు అడ్డుగా ఉన్న అడక్వసీ తొలగించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బండారు రవి, బొడ్డు కృష్ణయ్య, ఎర్ర రఘు, చుక్క రమేష్, శ్రీరాములు, పోలేపల్లి నాగేందర్, స్వామి రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి దేవాలయ ట్రస్టు రద్దుకు భక్తుల ఏకగ్రీవ తీర్మానం

**భూదాన్ పోచంపల్లి, జూలై 18 (జనం సాక్షి):** పురపాలక కేంద్రంలోని స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో శనివారం పట్టణ ప్రజలు, సమస్త అయ్యప్ప భక్తులు, గురుస్వాములు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రస్తుతం ఉన్న ట్రస్టును రద్దు చేయాలని భక్తుల సమక్షంలో సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానించారు. గతంలో అనేక సందర్భాల్లో అయ్యప్ప స్వామి దేవాలయానికి ఎలాంటి ట్రస్టు లేదని పేర్కొన్న వ్యక్తులే ఇప్పుడు ట్రస్టు ఉందని, అందులో తాము సభ్యులమని చెప్పడం సరైన విధానం కాదని సమావేశంలో పలువురు అభిప్రాయపడ్డారు. దేవాలయానికి సంబంధించిన అనాలోచిత, ఏకపక్ష నిర్ణయాలను పూర్తిగా వ్యతిరేకిస్తూ, దేవాలయ అభివృద్ధి, పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని గ్రామ పెద్దలు, కుల సంఘాల ప్రతినిధులు, గురుస్వాములు, అయ్యప్ప భక్తుల సమక్షంలో ప్రస్తుతం ఉన్న ట్రస్టును రద్దు చేయాలని నిర్ణయించారు. అదేవిధంగా, దేవాలయ అభివృద్ధి కోసం అందరి ఆమోదంతో, సర్వసభ్యుల సమన్వయంతో పారదర్శకంగా నూతన కమిటీని ఏర్పాటు చేయాలని సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు.



# 40 చోరీకేసుల్లో నిందితులు

## తాళం వేసి ఉన్న ఇండ్లు టార్గెట్:ఎస్పీ.శరత్ చంద్ర పవార్..




**నల్లగొండ ప్రతినిధి, జూలై 18,(జనం సాక్షి):** రెండు తెలుగు రాష్ట్రాల్లో తాళాలు వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని వరుస చోరీలకు పాల్పడుతున్న మోస్ట్ వాంటెడ్ అంతర్‌రాష్ట్ర నేరస్థుడు భూష్మి శ్రీకాంత్ అలియాస్ అమ్మిరాజు ఏర్పాటు చేసిన చోరీ ముఠాను నల్గొండ జిల్లా పోలీసులు ఛేదించారు. ఈ ముఠాలోని ఆరుగురు సభ్యులను అరెస్టు చేయగా, మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ వెల్లడించారు. పోలీసులు నిందితుల వద్ద నుంచి రూ.53 లక్షల విలువైన 260 గ్రాముల బంగారు ఆభరణాలు, 5 కిలోల వెండి ఆభరణాలు, రూ.1.50 లక్షల నగదు, రెండు టీవీలు, రెండు సౌండ్ బార్లు, ఐదు ద్విచక్ర వాహనాలు, ఏడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఎస్పీ. శరత్ చంద్ర తెలిపిన వివరాల ప్రకారం, ఇటీవల అరెస్టైన భూష్మి శ్రీకాంత్‌ను విచారించగా అతని నేర సామ్రాజ్యానికి సంబంధించిన కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. అతడు ఇచ్చిన సమాచారంతో తెలంగాణలో 28, ఆంధ్రప్రదేశ్‌లో 12 కేసులు కలిపి మొత్తం 40 చోరీ కేసులను పోలీసులు ఛేదించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రత్యేక పోలీసు బృందాలు ఏర్పాటు చేసి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో విస్తృతంగా గాలింపు చేపట్టి పిడుగురాళ్ల, అంజనీపురం, మండేపూడి ప్రాంతాల్లో నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

**యువకులను మభ్యపెట్టి నేరాల వైపు మళ్లించిన శ్రీకాంత్:**

విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. విజయవాడ, గుంటూరు, పల్నాడు, ప్రకాశం, నల్గొండ తదితర ప్రాంతాల్లో వైన్ షాపుల వద్ద పరిచయమైన యువకులను మద్యం, డబ్బుతో ఆకర్షించి, వారి వ్యక్తిగత సమస్యలను ఆసరాగా తీసుకుని నమ్మకం సంపాదించిన అనంతరం తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించే మార్గం చోరీలే అంటూ నేరాల వైపు మళ్లించినట్లు పోలీసులు తెలిపారు. అంతేకాకుండా తాళాలు పగులగొట్టడం, లక్ష్యంగా ఎంచుకోవాల్సిన ఇళ్లు, సీసీటీవీ కెమెరాలను తప్పించుకోవడం, పోలీసుల కదలికలను గమనించడం, చోరీ సొత్తును విక్రయించే విధానాలపై కూడా తన అనుచరులకు శిక్షణ ఇచ్చినట్లు విచారణలో తేలింది.

**40 కేసుల్లో గ్యాంగ్ ప్రమేయం:**

ఈ ముఠా ప్రధానంగా రాత్రి వేళల్లో తాళాలు వేసిన ఇళ్లలో చోరీలకు పాల్పడేదని, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని పలు పోలీస్ స్టేషన్ పరిధుల్లో మొత్తం 40 ఆస్తి నేరాల్లో వీరి ప్రమేయం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. దర్యాప్తులో భాగంగా 12 ఘటనల ప్రదేశాల్లో లభించిన వేలిముద్రలు నిందితుల వేలిముద్రలతో సరిపోలగా, సీసీటీవీ దృశ్యాల ఆధారంగా కూడా నిందితులను గుర్తించారు. ఈ సందర్భంగా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, ఎంత తెలివిగా నేరాలకు పాల్పడినా చట్టం నుంచి ఎవరూ తప్పించుకోలేరని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సమర్థమైన దర్యాప్తు, ప్రజల సహకారంతో ప్రతి నేరస్థుడిని చట్టం ముందు నిలబెడతామని అన్నారు. యువత తప్పుడు ప్రలోభాలకు లోనై నేరాల వైపు వెళ్లకుండా జాగ్రత్తపడాలని సూచించారు. ఈ కేసును విజయవంతంగా ఛేదించిన సీసీఎస్, మిర్యాలగూడ రూరల్, నిడుమనూర్ పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి నగదు బహుమతులు, ప్రశంసాపత్రాలు ప్రకటించారు.



## తండాలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు కృషి : ఎమ్మెల్యే కుంభం

### 3 కోట్లతో యాపగాని తండాకు బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కుంభం

**బీబీనగర్ (జనంసాక్షి):**

భువనగిరి నియోజకవర్గంలోని గిరిజన తండాలకు మరింత మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బీబీనగర్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామం నుండి యాపగాని తండా వరకు రూ.3 కోట్ల వ్యయంతో చేపట్టనున్న నూతన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలతో పాటు తండాల సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. తండాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో నాణ్యమైన రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజల మౌలిక సదుపాయాలు, ఉపాధి అవకాశాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం మరియు అభివృద్ధిని సమన్వయం చేస్తూ ముందుకు సాగుతోందన్నారు. ఉద్యోగాల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయాలకు ప్రజలు సమాధానం చెబుతారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, మహిళా సంక్షేమ పథకాలు, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి వంటి కార్యక్రమాలను వేగంగా అమలు చేస్తోందని తెలిపారు. భువనగిరి నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి తండా అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ పీఏసీఎస్ చైర్మన్ పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ , సర్పంచ్ చందు నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, మండల అధ్యక్షులు సురకంటి సత్తి రెడ్డి, నాయకులు గోలి నరేందర్ రెడ్డి, గడ్డం బాలకృష్ణ గౌడ్, సంధిగారి బసవయ్య, గడ్డం బాల్ రెడ్డి, గూడూరు మహిపాల్ రెడ్డి, గూడూరు నిఖిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు విస్తరణలో భూములను కోల్పోతున్న రైతులకు పరిహారం చెల్లించాలి

**హుజూర్ నగర్, జులై 18 (జనంసాక్షి):**

రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా పట్టా భూములు కోల్పోతున్న రైతులకు తగిన పరిహారం చెల్లించాలని కోరుతూ శనివారం ఆర్ అండ్ బి అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ హుజూర్ నగర్ పడిగ రాయి గుట్ట ఆర్చ్ వద్ద నుండి రామలక్ష్మి పురం గ్రామం వరకు ఆర్ అండ్ బి అధికారులు రైతులకు ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా, పట్టా భూములను సేకరించడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. తమ పూర్వీకుల నుండి వ్యవసాయాన్ని నమ్ముకుని జీవిస్తున్నామని, హుజూర్ నగర్, రామలక్ష్మీ పురం గ్రామంలోని రెవెన్యూ పరిధిలోని వివిధ సర్వే నంబర్లలో చట్టబద్ధమైన పట్టా భూములున్నాయని పేర్కొన్నారు. ఈ భూములే తమ కుటుంబాలకు ఏకైక జీవనాధారమని అన్నారు. తామంతా చిన్న, సన్నకారు రైతులమని, ఒక ఎకరం నుండి 5 ఎకరాల వరకు రోడ్ ను అనుకోని ఉన్న రైతులమన్నారు. ఇప్పుడు డబల్ రోడ్ పేరుతో తమ పట్టా భూములలోకి రోడ్ విస్తరణ చేస్తూ, ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వలేదని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన భూసేకరణ చట్టం ప్రకారం తమకు చట్టబద్ధమైన నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు మర్రి జితేందర్ రెడ్డి, జెట్టి తేజస్, దొంతి రెడ్డి శంబిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బండారు రవి, రాములు, భాగ్యమ్మ, కొప్పుల వెంకటరెడ్డి, చైతన్యపాల్గొన్నారు.



## నాంపల్లిలో చేనేత సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

**నాంపల్లి, జూలై 18 (జనం సాక్షి)**

నాంపల్లి మండల కేంద్రంలోని నరసింహ స్వామి చేనేత సహకార సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఎన్నికల అధికారి నాగిళ్ల మురళి నూతన అధ్యక్షురాలు శ్రీమతి నక్క యాదమ్మ భువనేశ్వర్‌తో పాటు ఉపాధ్యక్షుడు గంజి సంజీవ్, ప్రధాన కార్యదర్శి కోట లక్ష్మి అయ్యోధ్య, కోశాధికారి రుద్ర వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు, కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం గ్రామ సర్పంచ్ నక్క చంద్రశేఖర్, పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు నక్క చంద్రమౌళి చే నూతన సంఘ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది నక్క రవీందర్ మాట్లాడుతూ సభ్యులంతా ఐక్యంగా పనిచేసి సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చి నూతన కార్యవర్గ సభ్యులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కర్నాటి జయప్రకాశ్, సంగెపు పరంధాములు, నక్క విద్యా సాగర్,పిల్లలమర్రి రంగయ్య, సిరిపోతు శ్రీరాములు, పున్న కోటేశ్వర్,కర్నాటి నాగరాజు, శిరందాసు కేశవులు, కర్నాటి మహాత్మా, కోమటి వెంకటేశం, కర్నాటి శ్రవణ్ కుమార్, కోమటి శేఖర్, కర్నాటి సాంబశివ, గుర్రం శ్రీనివాస్, కర్నాటి శ్రీహరి, సంగెపు లక్ష్మణ్, మల్లేష్ ,తదితరులతో పాటు పద్మశాలి కులబంధువులు, సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించడం ప్రతి వాహనదారుడి బాధ్యత: ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు

**మోత్కూర్ జూలై 18 (జనం సాక్షి)**

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని, రహదారి భద్రతా నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మోత్కూర్ పోలీస్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. మోత్కూర్ మున్సిపాలిటీకి చెందిన కడమంచి రాజు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన హెల్మెట్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు వాహనదారులకు హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల సమయంలో తలకు తీవ్రమైన గాయాల నుంచి రక్షణ కల్పించడంలో హెల్మెట్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ బాధ్యతాయుతంగా వాహనం నడపాలని సూచించారు. రహదారి భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు హెల్మెట్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించిన కడమంచి రాజును ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకన్న, హెడ్ కానిస్టేబుల్ నరసింహ, సుదగాని ఆంజనేయులు, ఎం. సతీష్ కుమార్, చెరుకు దశరథ, పోలీసు సిబ్బంది, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతినెల విద్యార్థుల పేరెంట్స్ మీటింగ్ కి హాజరు కావాలి

**ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సహకారంతోనే విద్యార్థులకు మెరుగైన విద్య బోధనకు తోడ్పాటు అందిస్తుంది**

**మర్కోడు జెడ్ పి హెచ్ ఎస్ హైస్కూల్ హెడ్ మాస్టర్ బాబూలాల్**

**ఆళ్లపల్లి జూలై 18( జనంసాక్షి)**
మండల పరిధిలోని మర్కోడు గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్ నందు పేరెంట్స్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ బాబూలాల్ మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రతిరోజు 9 గంటలకు పంపించే ఏర్పాటు చేయాలని తెలిపారు. స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతోనే విద్యార్థులు మంచి విద్య నేర్చుకోవడం జరుగుతుందని ప్రతి విద్యార్థికి మంచి విద్య బోధన అందించడమే మా ముందున్న ప్రణాళికని దీనికి తల్లిదండ్రుల సహకారం ఎంతైనా అవసరం ఉందని తెలిపారు స్కూల్ టైం అయిపోయిన తర్వాత విద్యార్థులు ఇంటికి వచ్చినప్పుడు వారి తల్లిదండ్రులు చదువు కొరకు కొంచెం చొరవ చూపాలని తెలిపారు ఇంటికి వచ్చిన వారి పిల్లలకు చదువుతోపాటు బాధ్యతలు కూడా



నేర్పాలని తెలిపారు విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ స్కూల్లో విద్యార్థులకు సరైన యూనిఫాంలు ఉండేటట్టు చూడాలని పిల్లలకు యోగ ఆటలు ఆడించే పిటి సారు లేక ఇబ్బంది పడుతున్నారని జిల్లా ఉన్నతాధికారులు ఆళ్లపల్లి మండల ఎంఈఓ దీనిపై దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కలను బంధించడంతో గల్లీలకు ఉపశమనం

**బుర్గంపహాడ్ జూలై 18 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బర్గంపహాడ్ మండలం సారపాక మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో వీధుల్లో స్వేచ్ఛగా సంచరిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న వీధి కుక్కలను ప్రత్యేక బృందం బోనుల సహాయంతో పట్టుకునే కార్యక్రమాన్ని చేపట్టింది. గ్రామపంచాయతీ పాలకవర్గం ఆదేశాల మేరకు కుక్కల వేటగాళ్లు వివిధ కాలనీలు, వీధుల్లో తిరుగుతూ వీధి కుక్కలను బంధిస్తున్నారు. గత కొంతకాలంగా వీధి కుక్కల బెడదతో చిన్నారులు, వృద్ధులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు తెలిపారు. కుక్కల దాడులు, కుక్క కాటు ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు గ్రామపంచాయతీ తీసుకున్న ఈ చర్యను పట్టణ ప్రజలు స్వాగతించారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని వీధి కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టిన సారపాక మేజర్



గ్రామపంచాయతీ పాలకవర్గానికి స్థానికులు ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి చర్యలతో వీధి కుక్కల సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# యువత చెడు వ్యసనాలకు వ్యతిరేకంగా పోరాడాలి

**ఆగస్టు 4వ తేదీన జరిగే ఏఐవైఎఫ్ మధిర రూరల్,పట్టణ మహాభను జయప్రదం చేయండి**

**ఏ ఐ ఎస్ ఎఫ్ రాష్ట్ర నాయకులు బెజవాడ రవిబాబు**

మధిర, **జులై 18 (జనం సాక్షి):**
నేటి యువత చెడు వ్యసనాలకు వ్యతిరేకంగా పోరాడాలనీ మధిరలో యువజనోద్యమం ఏఐవైఎఫ్ కి పూర్వ వైభవం కోసం కృషి చేస్తాం అన్ని ఏఐవైఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు బెజవాడ రవిబాబు పిలుపునిచ్చారు. ఆగస్టు 4వ తేదీన మధిర ఎంప్లాయిస్ యూనియన్ ఆఫీస్ లో జరిగే ఏఐవైఎఫ్ మధిర రూరల్,పట్టణ మహాభను జయప్రదం చేయలనీ ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చింతల. రమేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మధోజు శ్రావణ్ లు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక మధిరలోనీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో ఏఐవైఎఫ్ మధిర రూరల్, పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత చెడు వ్యసనాలకు బానిసలు అయి వారి హక్కులను మర్చిపోతున్నారని, ఉద్యోగాల సాధనకై పోరాడాలని వారు అన్నారు. యువత చెడు వ్యసనాలకు వ్యతిరేకంగా పోరాడాలనీ మధిరలో యువజనోద్యమం ఏఐవైఎఫ్ కి పూర్వ వైభవం కోసం కృషి చేస్తాం అన్ని ఏఐవైఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు బెజవాడ. రవిబాబు పిలుపునిచ్చారు. ఆగస్టు 4వ తేదీన మధిర ఎంప్లాయిస్ యూనియన్ ఆఫీస్ లో జరిగే ఏఐవైఎఫ్ మధిర రూరల్,పట్టణ మహాభను జయప్రదం చేయలనీ వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు రహీమ్ గారు,ఏఐవైఎఫ్ మండల,పట్టణ నాయకులు సాయి,రాజేష్,నరేష్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.




# గ్రామాల అభివృద్ధికి కట్టుబడి పని చేస్తున్నాం

**ఎమ్మెల్యే జారె,ఎంపీ రఘురామిరెడ్డి..**

**దమ్మపేట జులై 18 (జనం సాక్షి):**
అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ, ఉమ్మడి జిల్లా పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామి రెడ్డి దమ్మపేట మండలంలోని నాచారం, వడ్లగూడెం, మారప్పగూడెం పంచాయితీ పరిధిలోని పాత చీపురుగూడెం, కొత్త చీపురుగూడెం గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్ల అభివృద్ధి పనులను ప్రజాపతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభోత్సవాలు చేశారు అదేవిధంగా ఆయా గ్రామా ల్లోని సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులను ప్రజాప్రతినిధులు చేతుల మీదుగా అందజేశారు. అనంతరం నాచారం గ్రామంలో 10 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్లను,వడ్లగూడెం



గ్రామంలో 15 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. అదేవిధంగా మారప్ప గూడెం పంచాయితీ పాత చీపురుగూడెం గ్రామంలో 5 లక్షలతో నిర్మించిన పంచాయితీ సీసీ రోడ్డు,కొత్త చిపురుగూడెం గ్రామంలో సీసీ రోడ్డును ప్రారంభోత్సవం చేశారు. అనంతరం మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం అందించే నిధులను సమర్థవంతంగా వినియోగించి గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను మెరుగు పరిచే దిశగా అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న పేద ప్రజలను ఆదుకోవడానికి సీఎంఆర్ఎఫ్ నిధులు ఎంతో దోహదపడతాయన్నారు. అభివృద్ధి పనులు ప్రజలకు అనుకూలంగా ఉండేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు అధికారులు,జిల్లా,మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు పాటించాలి

**మండల ప్రభుత్వ వైద్యాధికారి తరుణ్**

**ఆళ్లపల్లి జూలై 18(జనంసాక్షి)**
మండల ప్రజలు వాతావరణ మార్పుల వల్ల వచ్చే సీజనల్ వ్యాధుల దగ్గు,జలుబు,జ్వరం, డెంగ్యూ వ్యాధుల బారిన పడకుండా ప్రజలు జాగ్రత్తలు పడాలని పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత జాగ్రత్తలు,మరియు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు చాలా ముఖ్యమని శనివారం వైద్యాధికారి తరుణ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రభుత్వ వైద్యశాలకు 20 కిలోమీటర్ల లోపులో ఆదివాసి గిరిజన గ్రామాలు ఉంటాయి కనుక ఈ వర్షాకాలం సీజన్లో దోమలు ఎక్కువగా అభివృద్ధి చెందే అవకాశం ఉన్నందున దోమలు వృద్ధి చెందకుండా ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. నీటి కుండీలు, కూలర్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని రాత్రి పూట తప్పనిసరిగా దోమతెరలు వాడాలని పరిశుభ్రమైన ఆహారం తీసుకోవాలని వేడి చేసి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని తెలిపారు జ్వరము దగ్గు జలుబు ఏమైనా ఉంటే తక్షణమే ఆశ వర్కర్లకు సమాచారం అందించి ఆళ్లపల్లి ప్రభుత్వ తవ్వకానకు తీసుకురావాలని తెలిపారు.

## గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘం మూడో రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

**గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల మల్లయ్య**

**కామేపల్లి,జులై 18 (జనంసాక్షి):**
ఈనెల 2 తారీకున గణేష్ గార్డెన్ రఘునాథపాలెంలో జరిగే గ్రామపంచాయతీ వర్కర్ యూనియన్ ఏఐటీయూసీ మూడోవ రాష్ట్ర మహాసభను విజయం చేయాలని కామేపల్లి మండలం లో విస్తృతంగా పర్యటించారు ఈ సందర్భంగా బిజీ క్లైమేట్ ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు. తోట రామాంజనేయులు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శిలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతినెల ప్రభుత్వ ఉద్యోగివలె మనకు కూడా ఒకటో తారీకు జీతాలు చెల్లించాలని ఆదేశాలు ఇచ్చినా సరే కింది స్థాయి అధికారులు ఒకటో తారీకు జీతాలు చెల్లించాలని మల్టీపర్పస్ వర్కర్ విధానం సవరించి పాత పద్ధతి వలె కేటగిరీలాగా విభజించాలని ఉద్యోగ భద్రత కలిగించాలని. పిఎఫ్ ఈఎస్ఐ గ్రామపంచాయతీ సిబ్బందికి 10 లక్షలు ఇన్సూరెన్స్ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మన కార్మిక సమస్యలు మహాసభల ద్వారా తీర్మానం చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించుకోవడం కొరకు ఈ మహాసభ దోహదపడుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.





# సర్ 2026పై రాజకీయ పార్టీలతో సమీక్ష సమావేశం

కల్లూరు జూలై 18(జనం సాక్షి)
సత్తుపల్లి116 శాసనసభ ఎస్సీ నియోజకవర్గం ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ 2026 కార్యక్రమం పురోగతిపై ఎన్నికల నమోదు అధికారి, కల్లూరు సబ్-కలెక్టర్ అజయ్ యాదవ్ అధ్యక్షతన సబ్-కలెక్టర్ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో శనివారం సమీక్షసమావేశంనిర్వహించారు. ఈ సమావేశంలో ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం అమలులో సాధించిన పురోగతిని సమగ్రంగా సమీక్షించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ విలువైన సూచనలు అందించడంతో పాటు పూర్తి స్థాయిలో సహకరించాలని ఎన్నికల నమోదు అధికారి కోరారు.

# నిందితుడిపై వెంటనే చర్యలు తీసుకోవాలి



**భువనగిరి, జూలై 18 (జనం సాక్షి)**
హిందూ ఆధ్యాత్మిక వేత్త, రచయిత, సామాజిక విశ్లేషకుడు జై భారత్ రమణమూర్తిపై టెలివిజన్ చర్చా కార్యక్రమంలో జరిగిన భౌతిక దాడిని తీవ్రంగా ఖండిస్తూ, దాడికి పాల్పడిన నిందితుడిని వెంటనే అరెస్టు చేసి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, దళిత సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు బట్టు రామచంద్రయ్య మాట్లాడారు.ప్రతి పౌరుడికి భావ ప్రకటనా స్వేచ్ఛ భారత రాజ్యాంగం కల్పించిన మౌలిక హక్కు అని వారు పేర్కొన్నారు. భిన్నాభిప్రాయాలను హింసతో కాకుండా ప్రజాస్వామ్య పద్ధతిలో చర్చల ద్వారా ఎదుర్కోవాల్సిన అవసరం ఉందన్నారు. రచయితలు, మేధావులు, పాత్రికేయులు, కళాకారులపై పెరుగుతున్న దాడులు ప్రజాస్వామ్య విలువలకు విఘాతం కలిగిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.రమణమూర్తిపై జరిగిన దాడిపై పోలీసులు సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలో రచయితలు, మేధావులు, పాత్రికేయులు ఎలాంటి భయాందోళనలు లేకుండా తమ అభిప్రాయాలను వ్యక్తపరిచే వాతావరణాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాలని కోరారు.
సమాజంలో మత విద్వేషాలు, అసహనం, హింస పెరగకుండా ప్రతి పౌరుడు రాజ్యాంగ విలువలను గౌరవించాలని, అన్ని మతాల పట్ల పరస్పర గౌరవం, శాంతి, సామరస్యాన్ని పాటించాలని పిలుపునిచ్చారు. ప్రజల మధ్య ద్వేషాన్ని రెచ్చగొట్టే చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జై భారత్ రమణమూర్తిపై దాడికి పాల్పడిన నిందితుడిని వెంటనే అరెస్టు చేయకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో పీఎంసీ రాష్ట్ర కన్వీనర్ సురుపంగ శివలింగం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ, ఎస్సీ?ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు బర్రె సుదర్శన్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ లింగం, శక్తి మిషన్ జిల్లా అధ్యక్షుడు కర్తాల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటికల దేవేందర్, జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి దయ్యాల నర్సింహ, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు ఎండీ కౌసర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండ అశోక్, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు గంధమల్ల మాతయ్య, ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి ఈర్ల రాహుల్, జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు నల్ల కృష్ణ, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ నాగారం శంకర్, ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు అందే సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 20న ఉచిత కంటి వైద్య శిబిరం

**సూర్యాపేట (జనంసాక్షి) :**
జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ కార్యాలయంలో ఈ నెల 20న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం సూర్యాపేట మండల యూనిట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుదగాని నాగేశ్వరరావు, శనగల యాదగిరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.శరత్ మాక్సి లేజర్ కంటి ఆసుపత్రి వరంగల్ వారి సౌజన్యంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ఈ వైద్య శిబిరంలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. పెన్షనర్లు,ఆరోగ్యశ్రీ కార్డు కలిగిన వారు, రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులు, జర్నలిస్టులు,అర్హులైన రేషన్ కార్డు కలిగిన వారు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# సాధన సొసైటీ, శాంతి నిలయాలను సందర్శన

## - మండల న్యాయ సేవల కమిటీ చైర్మన్ జి.సబిత

**వలిగొండ, జూలై 18 (జనం సాక్షి )**



మండలంలోని సాధన సొసైటీ, శాంతి నిలయం ను రామన్నపేట సీనియర్ సివిల్ జడ్జి జి.సబితా ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా సంస్థల నిర్వహణ, పరిశుభ్రత, నివాస సౌకర్యాలు, ఆహార ఏర్పాట్లు, వైద్య సేవలు, మౌలిక వసతులు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే అక్కడ నివసిస్తున్న వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని, వారికి అందుతున్న సంరక్షణ, సేవల గురించి సంస్థల నిర్వాహకులతో మాట్లాడారు. సంస్థల్లో నివసిస్తున్న ప్రతి ఒక్కరికీ సురక్షితమైన, పరిశుభ్రమైన, గౌరవప్రదమైన వాతావరణం కల్పించేందుకు నిరంతరం కృషి చేయాలని నిర్వాహకులకు సూచించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన వ్యక్తులు, నిరాశ్రయులు, వృద్ధుల సంక్షేమం పట్ల సమాజంలోని ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి సహకరించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అనంతరం సంస్థల నిర్వాహకులు అందిస్తున్న సేవలను అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇదే సేవాభావంతో కొనసాగించాలని ఆకాంక్షించారు.



# మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించిన మండల స్పెషల్ ఆఫీసర్ గోవిందయ్య..

**చింతపల్లి, జులై 18(జనంసాక్షి)**
చింతపల్లి మండలంలోని స్పెషల్ ఆఫీసర్ గోవిందయ్య శనివారం మండల పరిధిలోని మూడు హాస్టళ్లతో పాటు జెడ్పీ హైస్కూల్ చింతపల్లి పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించడంతో పాటు తరగతి గదులను తనిఖీ చేశారు.విద్యార్థులకు ప్రతిరోజూ పరిశుభ్రమైన, పోషక విలువలు కలిగిన నాణ్యమైన భోజనం అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు. అలాగే పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ తనిఖీల సందర్భంగా ఎంపీడీవో సుజాత, ఎంఈవో అంజయ్య, ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి పాల్గొన్నారు.

### నల్గొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు సీఐగా ఆదిరెడ్డి బాధ్యతలు:

**నల్గొండ, జూలై 18,(జనం సాక్షి):**



నల్గొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా ఆదిరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు టూ టౌన్ సీఐగా పనిచేసిన రాఘవరావు హాలియాకు బదిలీ కాగా, ఆయన స్థానంలో ఆదిరెడ్డి బాధ్యతలు చేపట్టారు.గతంలో నల్గొండలో వివిధ హోదాల్లో పనిచేసిన అనుభవం ఉన్న ఆదిరెడ్డి, పలు కీలక నేర కేసులను ఛేదించి సమర్థ అధికారిగా గుర్తింపు పొందారు. బాధ్యతలు స్వీకరించిన వెంటనే పోలీస్ స్టేషన్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి, శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణపై పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీషీటర్లు, గంజాయి ముఠాలు, సంఘవిద్రోహ శక్తులు, ఇతర నేర కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు సీఐ ఆదిరెడ్డి తెలిపారు.చట్టాన్ని ఉల్లంఘిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ప్రజలు తమ పరిసరాల్లో అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్,ఐపీఎస్.డీఎస్పీ శివరాం రెడ్డి ఆదేశాల మేరకు టూ టౌన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణను ప్రారంభించినట్లు సీఐ ఆదిరెడ్డి తెలిపారు. ప్రజల సహకారంతో నేరరహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తామని ఆయన పేర్కొన్నారు.

# నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్‌కు కొత్త కమిషనర్:వంశీ కృష్ణ.

**నల్లగొండ,జులై 18,(జనం సాక్షి):**




నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్‌కు కొత్త కమిషనర్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది.ప్రస్తుతం వెయిటింగ్ ఫర్ పోస్టింగ్‌లో ఉన్న స్పెషల్ గ్రేడ్ మున్సిపల్ కమిషనర్ బి. వంశీ కృష్ణను నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.త్వరలోనే ఆయన నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించనున్నట్లు అధికారిక ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నగర అభివృద్ధి, పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాల మెరుగుదలతో పాటు ప్రజలకు మెరుగైన పౌర సేవల అందింపుపై కొత్త కమిషనర్ దృష్టి సారించే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

# మాజీ ఎమ్మెల్యే దశదిన కర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం, మాజీ ఎమ్మెల్యే గొంగిడి

## బొల్లేపల్లి కాల్వకు నరసింహారెడ్డి పేరును పెట్టేందుకు కృషి, చేస్తానన్న ఎమ్మెల్యే

**బీబీనగర్ (జనంసాక్షి):**
దివంగత మాజీ ఎమ్మెల్యే కొమ్మిడి నరసింహారెడ్డి దశదిన కర్మ సందర్భంగా బీబీనగర్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన సంతాప సభ కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డిలు కొమ్మిడి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొమ్మిడి నర్సింహా రెడ్డి స్మారక సంచిక పుస్తకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నర్సింహా రెడ్డి ఎమ్మెల్యేగా పనిచేసి ప్రజల సంక్షేమం కోసం జీవితాంతం కృషి చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. సుమారు 300 ఎకరాల భూమిని ప్రజా ప్రయోజనాలకు కృషిచేసిన మహోన్నత వ్యక్తి అయినా నరసింహారెడ్డికి స్వంత ఇల్లు కూడా లేకపోవడం ఆయన త్యాగానికి నిదర్శనమని పేర్కొన్నారు. నరసింహారెడ్డి సేవలకు గుర్తింపుగా



బొల్లెపల్లి కాలువకు ఆయన పేరును పెట్టేలా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డిని కోరుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే భువనగిరి పట్టణ కేంద్రంలో స్వర్గీయ కొమ్మిడి నర్సింహా రెడ్డి గారి విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ లు పొట్టోల శ్యామ్ గౌడ్, కొండల్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గాదె నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్, ప్రమోద్ కుమార్, గడ్డం బాల్ రెడ్డి ,మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి, నాయకులు సంధి గారి బసవయ్య గడ్డం బాలకృష్ణ గౌడ్, గూడూరు నిఖిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు



ఉమ్మడి గుడిపల్లి,పి.ఏ.పల్లి మండలాల్లోని అంగడిపేట ఎక్స్ రోడ్ వద్ద బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం దగ్గర శనివారం నల్లగొండ జిల్లా మాజీ మంత్రివర్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.



తుంగతుర్తిలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలను తుంగతుర్తి మండల బీఆర్ఎస్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.



తిరుమలగిరి (సాగర్) మండల కేంద్రంలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంత కండ్ల జగదీష్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.



## గుర్రంపోడులో అంబరాన్నంటిన జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు

**గుర్రంపోడు, జూలై 18: (జనంసాక్షి)**

ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రదాత, మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు గుర్రంపోడు మండల కేంద్రంలో శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. గుర్రంపోడు మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద అభిమానులు, పార్టీ శ్రేణులు భారీ ఎత్తున తరలివచ్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మండల అధ్యక్షులు నాగులవంచ తిరుపతిరావు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఘనంగా కేక్ కటింగ్ కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ, జగదీష్ రెడ్డి కి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ ఉద్యమ కాలం నుండి నేటి వరకు జిల్లా అభివృద్ధిలో ఆయన పోషించిన పాత్రను, అందించిన సేవలను ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో గుర్రంపోడు మండలానికి చెందిన మాజీ ఎంపిటిసిలు, సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, మండల సీనియర్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు, పార్టీ కార్యకర్తలు మరియు జగదీష్ రెడ్డి గారి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి పుట్టినరోజు వేడుకను పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ మలిదశ విద్యార్థి ఉద్యమనేత (కె.యు) మాజీ జెడ్పిటిసి., హుజూర్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు డా.కొప్పుల సైదిరెడ్డి ఆధ్వర్యంలో**





మండల కేంద్రంలో నూతనకల్ బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు సూర్యాపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.



మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను శనివారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలలో భాగంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.



హాలియా పట్టణం. అనన్య వెంచర్ నందుఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట శాసనసభ్యులు... గుంతకండ్ల జగదీశ్ రెడ్డి గారి జన్మదిన వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైననల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి మాజీ మంత్రివర్యులు జగదీశ్ రెడ్డి గారి జన్మదిన సందర్భంగా...ఎమ్మెల్సీ గారు బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణుల సమక్షంలో ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.గౌడ్, భాస్కర్,బరపాటి కర్ణాకర్, గోవర్దన్,రవి నాయక్, నాగరాజుగౌడ్,మరియు మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు,పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట జిల్లా, చింతలపాలెం మండల కేంద్రంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రదాత, మాజీమంత్రి వర్యులు సూర్యాపేట నియోజకవర్గ ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ చేసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.



మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యుడు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు కేతావత్ భీల్యా నాయక్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

కొండమల్లేపల్లి,



నేరేడుచర్ల

మాజీ మంత్రి , సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ పట్టణ,మండల పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.

### ఘనంగా మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు



చౌటుప్పల్ జూలై 18(జనం సాక్షి) ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ మంత్రి,సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి జన్మదిన సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండు మల్కాపూర్ ఆందోళమైసమ్మ దేవాలయం లో చెట్లు నాటి, ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు తెలంగాణ సర్పంచ్ల సంఘం జేఏసీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితి పార్టీ నుండి మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి మంత్రిగా అయి జిల్లా ను అభివృద్ధి పథంలో నడిపించాలని అమ్మవారిని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో మల్కాపురం గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేష్ ధర్మాజీగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు సింహాద్రి గుడిమల్కాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు సిద్ధ గొని శ్రీనివాస్ మండల నాయకులు గుండు లింగన్న గౌడ్ సుర్వి లింగస్వామి గౌడ్ కత్తుల సురేష్ మధు తదితరులు పాల్గొన్నారు.